


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 17, డిసెంబర్ 2025

16 పేజీలు




2లో..

## నేటి పోలింగ్

### కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను







## కాక పుట్టిస్తున్న..

# అసమ్మతి గళం

### తూర్పులో రాజకీయ దుమారం

- తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో మంత్రి సురేఖ
- ఓ వైపు తేనేటి విందు పేరుతో అసమ్మతి నేతలు
- మరో వైపు అజంజాహి కార్మికులతో ప్రతిపక్షం నిరసనలు
- మధ్యలో కార్యకర్తలకు కుంపటిగా మారిన వర్గపోరు
- కొండాను ఢీకొట్టే ధైర్యం అధికార ప్రతిపక్షాలకు లేదన్న మంత్రి
- ఈస్ట్ ను హీటెక్కించిన మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు

వరంగల్ సిటి

డిసెంబర్16 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ నేతల తీరు నిప్పులు కక్కే కుంపటి గా మారుతున్నాయి. పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆటో ఇటో తెల్చుకోలేక ఆగం అవుతున్నారు. బలాబలాలు నిరుపించుకోడానికి అసమ్మతులు ఏకమై ఎగురు బావుటాకు సిద్ధం అవుతున్నారు. ఎవరికి వారే వర్గ కూటములు ఏర్పాటు చేసి తమ గళాన్ని వినిపిస్తున్నారు. తూర్పు అభివృద్ధి పనుల్లో మంద కొడిగా సాగిన మంత్రి కొండా సురేఖ పర్యటన. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కొండా అనుచరులతో అసమ్మతి నేతలతో

2లో..



## పోలీసుల అదుపులో..

# బడే దామోదర్?

- అధికారికంగా ధ్రువీకరించని పోలీసు వర్గాలు
- దామోదర్ తాడ్వాయి మండలం కాల్వపల్లి నివాసి
- బడే దామోదర్ పై చత్తీస్గడ్ లో 50 లక్షల రివార్డు
- తెలంగాణలో పాతిక లక్షల రివార్డు
- గతంలో ఎన్కౌంటర్లో మరణించినట్టు వదంతులు
- 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటమని ప్రకటన..?

**ఆసిఫాబాద్ జిల్లాలో పోలీసులకు పట్టుబడ్డట్టు మీడియాలో ప్రచారం**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు లో సుమారు 15 మంది

2లో..

# నిర్లక్ష్యం..నిర్లక్ష్యం



2లో..

- వ్యవసాయశాఖ అధికారులు నిర్లక్ష్యం
- కన్పించని ఇంచార్జీ మండల వ్యవసాయ అధికారి
- అదే బాటలో ఎర్రబెల్లిగూడెం క్లస్టర్ ఏఈఓ
- పంపిణీ కానీ రైతు కార్డులు
- యూరియా కోసం ఆందోళన

నెల్లికుదురు, ప్రభాతవార్త

మండలంలో శాశ్వత వ్యవసాయ మండల అధికారి లేకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.గతంలో వానాకాలం యూరియా కొరత వలన రైతులు యాసంగి పంటకు యూరియా కోసం వస్తుందా.. రాదా..! యూరియా అందుతుందో లేదో అనే ఆవేదనలో రైతులు ఇబ్బందులు పడ్తున్నారు. మండలంలోని నెల్లికుదురు రైతు క్లస్లర్‌లో ఉన్న ఏఈఓ వల్లంల ప్రవీణ్ రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వ్యవసాయ కార్డులు పంచుతూ,పంట

## కాక పుట్టిస్తున్న అసమ్మతి గళం

(మొదటి పేజీ తరువాయి..)

తేనేటి విందు పేరుతో భేటీ. ఇరు వర్గాల నేతల తీరుతో తూర్పులో కాంగ్రెస్ రెండుగా విడిపోడానికి సిద్ధమవుతోంది. జెండాను నమ్ముకున్న సొంత పార్టీ కార్యకర్తలు ఇరువర్గాల తీరుపై మండి పడుతున్నారు. కొంతమంది నాయకులు, కార్యకర్తలు ఒంటరి కావడం జీర్ణించుకోలేక ఏ వర్గ కూటమి వైపు వెళ్ళలేని పరిస్థితులను ఎదురు కుంటున్నారు.

**హిటెక్కించిన మంత్రి వ్యాక్యాలు**

రాష్ట్ర మంత్రిగా భాద్యతల రీత్యా హైదరాబాద్ కు పరిమితం అయిన తూర్పు ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ.తన నియోజకవర్గంలో సంభవిస్తున్న రాజకీయ పరిణామాలు, అభివృద్ధిపై దృష్టి సారించారు. మంగళవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే క్రమంలో ఓ వైపు కొండా ముఖ్య అనుచరులతో మాజి మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తేనేటి విందులో పాల్గొని తమ అసమ్మతి వర్గ గళాన్ని వినిపించారు. అభివృద్ధి కార్యక్రమం లో ఉన్న మంత్రి కొండా సురేఖ గాటు వాక్యాలు చేయడం రాజకీయంగా దుమరాం లేపాయి. చిల్లర బుద్ధి కల్గిన వారు చిల్లర పనులు చేస్తారని ఆ చిల్లర గాల్లతో ఏం కాదని, కొండాను ఢీకొట్టాలంటే స్వపక్షం, ప్రతిపక్షం దమ్ము సరిపోదన్నారు. వాళ్ళ గురించి అధిష్టానంకు చెప్పే స్థాయిలో లేనని తెలిపారు. స్వపక్షాలు ప్రతి పక్షాలపై మంత్రి మాట్లాడిన వ్యాక్యాలు ఒక్కోసారిగా ఈస్ట్ రాజకీయాలను హిటెక్కించాయి.

**ఎమ్మెల్సీ సారయ్య అసమ్మతి వర్గం**

తూర్పు కాంగ్రెస్ పార్టీలో మాజి మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తనదైన శైలిలో అనుచర వర్గం బలాన్ని పెంచుకుంటు పోతున్నాడు. మాజీ తాజా జిల్లా అధ్యక్షులు, సీనియర్ పార్టీ నాయకులు, కొండా వర్గీయులను చేర తీసి ఏకంగా తూర్పు కాంగ్రెస్ లో కొరక రాని కొయ్యగా మారారు. సోనియా గాందీ జన్మదిన వేడుకలు, కొండా అనుచరుడు నల్గొండ రమేష్ ఇంట్లో భేటి, నేడు తేనేటి విందుతో అసమ్మతి వర్గ గళాన్ని బాహాటంగానే వినిపిస్తున్నారు. దీనితో సారయ్య వర్గ బలం ఏకం చేసి కొండా దంపతులను పక్కకు నెట్టి తూర్పు కాంగ్రెస్ ను అస్త గతం చేసుకుంటారని నగరంలో చర్చ సాగుతోంది.

**అజంజాహి కార్మికుల నిరసన సెగ**

అజంజాహి మిల్లు కార్మిక భవన్ కూల్చివేసి సంవత్సర కాలం అవుతున్న నిర్మాణం చేపట్టేందుకు పోవడంతో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నిరసన తెలిపారు. కాసం ఓం నమః శివాయకు కొండా మురళిదర్ అండగా ఉండడం వలనే కార్మిక భవన్ కూల్చివేతకు గురైందని ముక్త కంఠంతో గర్జించారు. కూల్చి వేసిన స్థలంలో తిరిగి నిర్మిస్తామని హమి ఇచ్చిన కొండా మురళి మోనంగా ఉండడంతో అదే స్థలంలో కార్మికుల కుటుంబాల పక్షాన నిరసన చేపట్టారు. తూర్పు పర్యాటనలో ఉన్న మంత్రి కొండా సురేఖకు అజంజాహి మిల్లు కార్మికుల కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు మద్దతు తెలిపి నిరసన గళంలో కలిసి స్వరం వినిపించారు.

**తూర్పు పాలిటిక్స్**

తూర్పు పర్యటనలో ఉన్న మంత్రి కొండా సురేఖకు మాజి మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సీనియర్ నాయకులు, కొండా అనుచరలతో తేనేటి విందు గళం, అజంజాహి కార్మిక భవనం కూల్చివేసిన సంఘటనతో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నిరసన సెగతో ఒక్కసారిగా తూర్పు పాలిటిక్స్ లో కాక పుట్టిస్తున్న అసమ్మతి గళంతో తూర్పు కాంగ్రెస్ లో ఏం జరుగుతుందో అని ఎదురు చూసే పరిస్థితిలు నెలకొన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ యుద్ధ నీతి నియోజకవర్గం అభివృద్ధి పై చూపిస్తే ప్రజా సంక్షేమం కొంతైనా బలపడుతుందని మేధావులు రాజకీయ అనుభవజ్ఞులు ప్రజలు కోరుతున్నారు.

## ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి కృషి

**-మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు రూ.8500కోట్లు ఆదా చేసిన మహిళలు**

**-నిబంధనలు అతిక్రమించే ప్రైవేటు ట్రావెల్స్‌పై చర్యలు**

**-ఆర్టీసీ ఎం.డీ వై.నాగిరెడ్డి**

భద్రాచలం,ప్రభాతవార్త :

ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి కృషి చేస్తామని ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భద్రాచలం టీజీఆర్టీసీ డిపోను సందర్శించారు. ఆర్టీసీ ఆవరణం వద్దకు చేరుకున్న ఎండీ ఆర్టీసీ ఉమ్మడి జిల్లా అధికారులు, డిపో మేనేజర్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. డిపో పరిసరాలను పరిశీలించారు. అనంతరం డిపోలో గల రిపేర్ షెడ్‌ను సందర్శించారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ .. భద్రా చలం డిపో వద్ద 84 బస్సులు, అదనంగా 23 బస్సులు నడిపి స్తున్నామని, అదేవిధంగా కొత్తగూడెం, ఖమ్మం, ఇతర రాష్ట్రాల నుంచి కొన్ని వందల బస్సులు భద్రాచలం ఆర్టీసీ డిపో మీదుగా నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలు పొందుతున్నారని, వీరిలో 75 శాతం మహాలక్ష్మీ పథకం కింద మహిళలు వినియోగించుకుంటున్నారని, మహాలక్ష్మీ పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలు ఒక రోజుకు రూ.40 లక్షల నుంచి రూ.45లక్షల వరకు ఆదా చేస్తారని, ఇప్పటి వరకు రూ.8500ల కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని తెలియజేశారు. గత రెండు సంవత్సరాలలో 2500ల నూతన బస్సులను కొనుగోలు చేశామని, సెర్ప్‌గ్రూప్‌ల ద్వారా 600ల బస్సులు నడిపిస్తున్నామని తెలిపారు. హైద్రాబాద్ నగరాన్ని కలుపుతూ 800ల ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, అదే తరహాలో రూరల్ ప్రాంతాల్లో కూడా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## పోలీసుల అదుపులో బడే దామోదర్...?

(మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టులు పోలీసులకు చిక్కినట్టు సమాచారం.వీరిలో తొమ్మిది మంది మహిళ మావోయిస్టులు, మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు అలియాస్ దాదా గా పిలవబడే ఇతను కూడా పోలీసుల అదుపులో ఉన్నట్టు వినికిడి.కానీ అధికారికంగా ఎక్కడ కూడా పోలీస్ వర్గాలు ఈ విషయాన్ని ధ్రువీకరించలేదు. మీడియా ఛానల్స్ లో మాత్రం పట్టుబడ్డ వీరిని హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి తరలించి నట్లు ప్రచారం జరుగుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో బడే దామోదర్ పోలీసులకు చిక్కడా...? తెలంగాణలోని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలం పెద్దదోబ ప్రాంతంలో మావోయిస్టుల స్థావరాన్ని పోలీసులు గుర్తించారని. డిసెంబర్ 15న నిఘా విభాగం అందించిన కీలక సమాచారం మేరకు స్పెషల్ పార్టీ పోలీసులు అడవుల్లో భారీ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారని,ఓ పూరిగుడిసెలో దాక్కున్న సుమారు 15 మంది మావోయిస్టులను చాకచక్యంగా ఎదురుకాల్పులు లేకుండానే అరెస్ట్ చేశారని ప్రచారంలో ఉంది.పట్టుబడిన వారి నుంచి ఒక ఏకే47 రైఫిల్, రెండు ఇన్సాస్ రైఫిళ్లతో సహా ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ఈ అరెస్టయిన వారిని మరింత విచారణ కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు మీడియా వర్గాల్లో ప్రచారంలో ఉంది.గతంలో బడే దామోదర్ పోలీసుల ఎదుట లొంగిపోనున్నట్లు ఒకసారి, ఎన్కౌంటర్ ఘటనలో మృతి చెందినట్లు మరో సారి వదంతులు వ్యాప్తి చెందాయి.ఈ క్రమంలో అధికారికంగా పోలీసులు బడే దామో దర్ పట్టు బడ్డ విషయం దృవీకరిస్తే తప్ప ఈ విషయంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.బడే దామోదర్‌పై చత్తీస్గడ్ లో 50 లక్షల రివార్డు, తెలంగాణలో పాతిక లక్షల రివార్డు ఉంది.

**ఆపరేషన్ కగార్ దెబ్బకి మావోయిస్టుల కోటకి బీటలు..**

ఆపరేషన్ కగార్ దెబ్బకి మావోయిస్టుల కంచుకోటకు బీటలు వారాయి.మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా మృతితో మావోయిస్టు మరింత ఆత్మ రక్షణలో పడ్డారు.ఈ క్రమంలో జనవరి 1 లోపు ఆయుధాలు వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలుస్తామనే ఒక లేఖ కొద్దిరోజుల క్రితం సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే. ఎంఎంసీ (మహారాష్ట్రమధ్యప్రదేశ్ఛత్తీస్గఢ్) జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగి పోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్కౌంటర్ పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు.

మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామ న్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని లేఖలో కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

## ఎన్నికల ఏర్పాటుకు 165 మంది పోలీస్ తో కట్టుదిట్టమైన బందోబస్తు

**ఏసీపి వసుంధర యాదవ్**

సత్తుపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త

సత్తుపల్లి డివిజన్లో బుధవారం జరగనున్న సర్పంచ్ వార్డ్ నెంబర్ల ఎన్నికల గాను డివిజన్ వ్యాప్తంగా 165 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. ఈ మేరకు డివిజన్ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్దకు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ఓటర్లకు భంగం కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాల్లో కట్టిదిట్టమైన ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణంలో జరిగేటట్టు గ్రామాల్లో శాంతిభద్రతల పర్యవేక్షించడానికి డివిజన్ వ్యాప్తంగా 164 మంది పోలీస్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆమె తెలిపారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి ఒంటిగంట వరకు జరిగే ఈ పోలింగ్, అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సర్పంచి, వార్డు సభ్యుల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా అయ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లుఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా ఈ పోలింగ్ ఏర్పాట్లకు అడిషనల్ డీసీపీ ఒకరు, ఇద్దరూ ఏసీపీలు నలుగురు సిఐలు ,12 మంది, ఎస్ఐ లు, ఏఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు ,పోలీస్ కానిస్టేబుల్ ,హోంగార్డులు, 145 మంది, నియమించారు.

# నిర్లక్ష్యం.. నిర్లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి..)





నమోదు చేసుకుని దాని ఆదారంగా మొక్కజొన్న,వరి తదితర పంటలకు ప్రభుత్వం కేటాయించిన మాదిరిగా యూరియా భస్తాలు అందించేందుకు కృషి చేస్తున్నప్పటికి,ఇదే విధానం మండలంలోని ఎర్రబెల్లిగూడెం తదితర రైతు క్లస్లర్‌లలో పూర్తిగా బిన్నంగా ఉన్నట్లు రైతుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి.గతంలో మండల వ్యవసాయ అధికారిగా ఉన్న ఎండి యాస్మీన్ ఆగస్టు 2025 నుండి సెలవుల్లో వెళ్ళడంతో ఇంతవరకు శాశ్వత మండల వ్యవసాయ అధికారి రాకపోవడం,పక్క మండలం ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారికి ఇంచార్జీ బాద్యతలు ఇవ్వడంతో నెల్లికుదురు మండల రైతులకు అందుబాటులోకి రావడం లేదని,కనీసం పంట నమోదు ఏఈఓలచే చేయించలేకపోవడంతో,నేడు రైతులు ధాన్యం విక్రయించుకోవడానికి రైతుల పంట నమోదును క్షేత్రస్దాయిలో తిరిగి నమోదు చేసుకోకుండా పత్తికి బదులు వరి,వరికి బదులు పత్తి ఇలా ఇష్టం వచ్చినట్లు కొందరు ఏఈఓలు నమోదు చేయడంతో మార్కెట్ వెళ్ళాలంటే ఇ బ్బ ం ద ు ల ె ా త ు న్నా య ు న ి , న వ ు స్య న ు పరిష్కరించుకుందామంటే మండల వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో ఉండరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నత వ్యవసాయ అధికారులు విషయాన్ని గ్రహించి తక్షణమే శాశ్వత మండల వ్యవసాయ అధికారిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

**పంట నమోదు లేదు,రైతు కార్డులు లేవు.. మాకు యూరియా వచ్చేదేట్లా..? ః మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు**

ఎర్రబెల్లిగూడెం వ్యవసాయ క్లస్టర్‌లో ఏఈఓ ఉన్నాడో లేదో తెలియదు,ఇక మండలానికి శాశ్వత వ్యవసాయ అధికారి లేపపోవడంతో రైతుల సమస్యలు పట్టించుకునే వారు లేక ఇబ్బందులు పడ్తున్నారు.ఎర్రబెల్లిగూడెం క్లస్టర్‌లో ఎర్రబెల్లిగూడెం,మేచరాజుపల్లి వంటి గ్రామాల రైతులకు ఇంతవరకు రైతుకార్డులు పంచలేదు,రైతులు ఏఏ పంటలు వేసుకున్నారో నమోదు చేయలేని దౌర్భాగ్యం నెలకొంది.మండలంలో వ్యవసాయ శాఖ అధికారి పనితీరు నిద్రాస్దలో ఉండటంతో రైతులు ఇబ్బందులు పడ్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి నిద్రావస్దలో వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకుని రైతులకు యూరియా కష్టాలు కాకుండా చూడాలని కోరుతున్నాం.

## బాలాజీ విద్యార్థుల విహారయాత్ర

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర ధా స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థి విద్యార్థులు మంగళవారం విహారయాత్రలో భాగంగా ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు వరంగల్లోని ఖిలా వరంగల్ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా కాకతీయుల కాలంనాటి



విగ్రహాలను దేవాలయ ప్రతిమలను తిలకించి వాటి చరిత్రలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిసరాలను రైల్వే వ్యవస్థ నిర్వహిస్తున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే ప్లాట్ఫామ్ లను బుకింగ్ కౌంటర్, ట్రైన్ షెడ్యూల్ వంటి వాటి వివరములను ప్రత్యక్షంగా చూశారు. అనంతరం హనుమకొండ లోని జూపార్కు ను సందర్శించి పార్కు లో ఉన్న వన్యప్రాణులను టైగర్ ,ఎలుగుబంటి ,హంసలు, నెమలి ,వివిధ రకాల పక్షులను చూసి ఆనందించారు. ప్రైమరీ విద్యార్థులు ఆదర్శ గ్రామమైన గంగాదేవి పల్లెను సందర్శించి గ్రామ పంచాయతీ వ్యవస్థను, పరిపాలనను పరిసరాల శుభ్రత, గ్రామ పంచాయతీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి విజ్ఞాన యాత్రల వల్ల వారిలో వన్యప్రాణుల సంరక్షణ, మానసిక ఉల్లాసం జీవన విధానం సామాజిక విజ్ఞానం, మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ విజ్ఞాన యాత్రలో పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతగా మెదలండి ప్రజా సమస్యలను పరిష్కరించండి

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పదవి వరించింది బాధ్యత పెరిగింది ప్రజా సమస్యల పరిష్కారానికి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలవడంతో వారికి సూచనలు చేస్తూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఎన్నికల్లో తనపై నమ్మకంతో ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఇదే తరహాలో అభివృద్ధిని ఆకాంక్షించి పార్టీ బలపరిచిన సర్పంచ్లను అధికార పార్టీ సర్పంచ్



అభ్యర్థుల కంటే ఎక్కువ మందిని గెలిపించిన మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాలు గెలవడం సంతోషకరమని దీంతో నూతన సర్పంచులకు బాధ్యత పెరిగిందన్నారు. తమ ముందున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామాల అభివృద్ధి కోసం పారదర్శకంగా సేవలందిస్తూ ముందుకు సాగాలని నూతన సర్పంచులకు ఆయన సూచించారు. అనంతరం సర్పంచ్గా గెలుపొందిన అభ్యర్థులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాబోయే రోజులన్నీ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తూ ముందుకు సాగే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగపరచుకొని పార్టీలకు అతీతంగా ప్రజాసేవకు అంకితం కావాలని సర్పంచ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బానోతు సారంగపాణి, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నూతన సర్పంచులు, ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

### -అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సామాగ్రి పంపిణీ నిమిత్తం చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో



ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని చిన్నరావుపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి ఎన్నికల సామాగ్రిని ఆర్వోలు పిఓ లకు అందజేశారు. అనంతరం ఎన్నికల సిబ్బంది అన్ని గ్రామాలకు చేరుకొని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బందిని ఎన్నికల సామాగ్రిని తరలించుటకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శివానంద్, స్థానిక ఏపిఎం, ఏపీఓ, ఎంఈఓ, జిపిఓ లు, ఆర్వోలు, పీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి పైడి సస్పెండ్

నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న మండలంలోని నారక్క పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిపాక పైడిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఇక నుండి కాంగ్రెస్ పార్టీకి అతనికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## రోడ్డు ప్రమాధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలి

### -జిల్లా న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాధ బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలంటే లోక్ అదాలత్ వేదికను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. మంగళవారం భీమాకంపెనీ అధికారులు, న్యాయవాదులతో దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడుతూ ఈ నెల 21న జరుగబోయే లోక్ అదాలత్లో ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాద భీమా కేసులను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాధానికి కారణమైన వాహనానికి సంబందించి అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న కేసులను గుర్తించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించినట్లైతే కక్షిదారులకు డబ్బు సత్వరంగా అందటంతో పాటు భీమా కంపెనీ వారికి వడ్డీ లాభం చేకూరుతుందన్నారు. ఇరు పక్షాలకు ప్రయోజనకరమైన లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.







## అజంజాహి కార్మిక భవనం కు కృషి చేస్తా

### మాజి మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

వరంగల్ సిటి డిసెంబర్16 ప్రభాతవార్త


BASWARAJU SARAIAH
M.L.C.

అజంజాహి కార్మిక భవనం కోసం తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తెలిపారు. అజంజాహి మిల్లు కార్మిక భవనం కార్మికులకు చెందిందని అన్నారు. అక్రమంగా కార్మిక భవనం కూల్చివేసి స్థల ఆక్రమణకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా గతంలోనే శాసన మండలి లో ప్రస్తావించడం జరిగిందని అన్నారు. జిల్లాకలెక్టర్, రెవిన్యూ అధికారులు, పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ లు ఈ విషయంపై విచారించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మిక భవన స్థలాన్ని పరిరక్షించాల్సిందిగా ప్రత్యేక లేఖల ద్వారా మాజీ మంత్రి ఎమ్మెల్సీ సారయ్య కోరారు. కార్మిక భవనానికి చెందిన స్థలాన్ని సంరక్షించే విషయంలో ఐక్య కార్యాచరణ కు సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. అవసరమైతే ఇట్టి విషయాన్ని మరొకసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు.

## పార్టీ వ్యతిరేకంగా పాల్పడిన వారిపై చర్యలు...?

చిట్యాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

చిట్యాల మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తులపై ఎమ్మెల్యే చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే ను క్యాంపు కార్యాలయంలో కలిశారు. మండల కేంద్రంలోని సర్పంచ్ అభ్యర్థి కటుకూరి పద్మ నరేందర్ గెలుపు కోసం సహకరించాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకంగా పనిచేసినట్లు వివరించినట్లు సమాచారం. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పలువురు వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కొందరి నాయకత్వాన్ని సైతం మార్చే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం, శ్రీనగర్ గ్రామానికి చెందిన మేకల విజయ్ (35) మంగళవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగింది. ఫిర్యాదుదారు అయిన మేకల రాజేశం (60) వాంగ్మూలం ప్రకారం...విజయ్ లారీ డ్రైవర్గా పనిచేస్తూ, గత కొంతకాలంగా సరైన పని దొరకక సుమారు 5 లక్షల రూపాయల అప్పులు చేసినట్లు తెలిసింది. అప్పుల భారంతో మనోవేదనకు గురై, "నేను చస్తేనే నాకు మనశ్శాంతి ఉంటుంది" అని కుటుంబ సభ్యులకు అప్పుడప్పుడు చెప్పేవాడని ఫిర్యాదుదారు తెలిపారు. ఈ క్రమంలో 16 డిసెంబర్ 2025 ఉదయం సుమారు 12:40 గంటలకు, అతని తల్లి ఇంటికి రాగా, విజయ్ తన ఇంట్లో హాల్లో ఫ్యాన్కు చీరతో ఉరేసుకొని వేలాడుతూ కనిపించినట్లు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డ్యూటీ డాక్టర్ పరీక్షించి మరణించినట్లు ప్రకటించారు. మృతుడి తండ్రి వాంగ్మూలం ప్రకారం, ఇది వ్యక్తిగత కారణాలకు సంబంధించిన ఆత్మహత్య ఎటువంటి అనుమానం లేదని ఇచ్చిన దరఖాస్తు, మేరకు ములుగు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ములుగు ఎస్సై తెలిపారు




# నేటి పోలింగ్‌కు 570 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

**-కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 570 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తుపోలింగ్, కౌంటింగ్ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని, మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు కాటారం సబ్ డివిజన్‌లోని కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హర్‌రావు మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 570 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పూర్తిస్థాయి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను విడిచిపెట్టరాదని ఆదేశించారు. రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద లేదా రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన



వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎలాంటి విజయోత్సవ కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాటు

**-జయశంకర్ భూపాలపల్లి విద్యుత్ ఎస్ఈ మల్చూర్ నాయక్**

మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ సరఫరా పరిస్థితిని విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొయ్యూరు సెక్షన్‌లో మూడో దశ పోలింగ్ నిర్వహణకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు భూపాలపల్లి టెక్నికల్ డిఈ జగదీష్ బాబు, కాటారం డిఈ నాగరాజు, ఏఈ శేఖర్‌లతో కలిసి మండలకేంద్రాన్ని సందర్శించి విద్యుత్ సరఫరా ఏర్పాట్లను సమీక్షి ంచామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, వెబ్‌కాస్టింగ్ వ్యవస్థలు, కమ్యూనికేషన్ సదుపాయాలు నిరంతరం పనిచేసేలా అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం ఏర్పడినా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచామని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు పేర్కొన్నారు. మూడో దశ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, పోలింగ్ రోజున కూడా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక లైనింగ్ ఇన్స్‌పెక్టర్ కే.రవి, అసిస్టెంట్ లైన్‌మెన్ డి.మహేందర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


## కలెక్టర్ ఫోటోతో వాట్సప్ మోసాలు

**-జిల్లా ప్రజలు అప్రతమత్తంగా ఉండాలి..**

**-వాట్సప్ సందేశాల పట్ల ప్రజల అప్రమత్తతే రక్ష..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో




వాట్సప్‌లో జిల్లా కలెక్టర్ ఫోటోను ఉపయోగించి డబ్బులు పంపాలని కోరుతూ నకిలీ సందేశాలు పంపిస్తున్న ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.తన ఫోటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ వ్యక్తులకు, అధికారులకు వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు పంపించాలని అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి లావాదేవీలు చేయవద్దని ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో లేదా హోదాను ఉపయోగించి వచ్చే సందేశాలు నకిలీవని, తన తరపున వ్యక్తిగతంగా గానీ, వాట్సప్ ద్వారా గానీ డబ్బులు అడగబోనని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ మెసేజ్‌లు అందిన వెంటనే సంబంధిత వాట్సప్ నంబర్లను బ్లాక్ చేయాలని, సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-నేటి పంచాయతీ పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి..**

మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలలో భాగంగా నేడు జరిగే మూడో విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ తెలిపారు. మల్హర్‌రావు మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను ఆయన సందర్శించి, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామగ్రిని సమగ్రంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రి సరైన విధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీసుకున్నారా లేదా అనే అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులతో మాట్లాడి, పోలింగ్ రోజు విధులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. మెటీరియల్ స్వీకరించిన అనంతరం ప్రతి అంశాన్ని మరోసారి జాగ్రత్తగా పరిశీలించుకుని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.పోలింగ్ రోజు శాంతిభద్రతలు, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రమబద్ధమైన పోలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కలిసిన అడవీ శ్రీరాంపూర్ నూతన పాలక వర్గం

ముత్తారం, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామ నూతన పాలక వర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మంత్రికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. నూతన పాలక వర్గాన్ని మంత్రి శ్రీధర్‌బాబు అభినందించారు. అత్యధికంగా 1078 ఓట్ల మెజారిటీకి కష్టపడినందుకు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కలిసి కట్టుగా గ్రామ అభివృద్ధికి పని చేయాలని సూచించారు.

## ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కాటారం, మల్హర్‌రావు, మహాదేవపూర్, మహాముత్తారం మండలాల్లో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మూడో దశలో మొత్తం 81 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహణకు 696 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 98,052 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని,వారిలో పురుషులు 47,674 మంది, మహిళలు 50,368 మంది ఇతరులు10 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ దశలో 3 గ్రామ పంచాయతీలు,126 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు 296 మంది, వార్డు సభ్యులకు 1,347 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. పోలింగ్ నిర్వహణకు 1,887 మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారని, వారిలో పోలింగ్ అధికారులు 835, సహాయ పోలింగ్ అధికారులు 1052 మంది ఉన్నారని పేర్కొన్నారు. అదనంగా 15 మంది జోనల్ అధికారులు, 30 మంది రూట్ అధికారులు, 32 మంది మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు 35 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల కార్యాలయానకు అనుసంధానం చేయడం ద్వారా నిశిత పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన 825 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయగా, భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.



# నాలుగవ మహాసభలు విజయవంతం చేయండి

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ అధ్యక్షులు పీక కిరణ్**



**కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారేపల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించినట్లు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తి కాబోతున్నదని, రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40, సంవత్సరాలు అవిశ్రాంత పోరాటం నడిపారన్నారు. ఈ క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, వ్యక్తులుగా, శక్తులుగా, సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపిందని, సంభాషించింది, రగిలిపోయింది మొదటి దశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యోగుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. 360 మంది విద్యార్థులు పోలీసు తూటాలకు బలయ్యారన్నారు. తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షలు సజీవంగా ఉంచారన్నారు. 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండ పైకి వచ్చిందని, ఈ నేపథ్యంలో తెలుగు నేలలో ప్రధాన విప్లవ పార్టీగా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంట్‌ను విడుదల చేసిందన్నారు. ఆ డాక్యుమెంట్ ప్రజలను ప్రజాస్వామికవాదులను, మేధావులను, కళాకారులను విశేషంగా ప్రభావితం చేసిందని, ఈ క్రమంలో భువనగిరి డిక్లరేషన్ సూర్యాపేట డిక్లరేషన్ వరంగల్ డిక్లరేషన్‌లు తెలంగాణ సమాజంలో పెద్ద కదలికను తీసుకువచ్చాయాన్నరు. మేధావులు ఒకవైపు, కవులు, కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారన్నారు. తెలంగాణ జన సభ తెలంగాణ ఐక్యవేదిక తెలంగాణ మహాసభ తెలంగాణ సంస్కృతి వేదిక తెలంగాణ స్టడీ ఫోరం వంటి సంస్థలు ఏర్పాడి నిర్మాణాత్మక కృషి చేశాయని, 2001లో కొందరు పార్లమెంటరీ రాజకీయ నాయకుల తెలంగాణ ఉద్యమంలోకి ప్రవేశించి తమ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని ఉపయోగించుకున్నారన్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి హత్యలు, దాడులు, బెదిరింపులు, అరెస్టులు కొనసాగించారని గుర్తు చేశారు. పార్లమెంటరీ రాజకీయ నాయకులు కూడా అనేక పరిమితులు విధించారని, ఈ కారణాల వల్ల తెలంగాణ ఉద్యమంలో స్తబ్దత ఏర్పడిందని, ఇది గమనించిన ఉద్యమకారులు తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి క్షేత్ర స్థాయి ఉద్యమాలకు పూనుకున్నారన్నారు. అమరుడు గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారులందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతియాత్ర చేశారని, ఈ కాలంలోనే రాజశేఖర్ రెడ్డి మరణం కేసీఆర్ ఆమరణ ధీక్ష తెలంగాణ సమాజంలో కదలిక తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు ప్రకటించి వెనువెంటనే వెనక్కి తగ్గిందని, ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ ఏర్పడింది రాజకీయ జేఏసీ ఉనికి లోకి వచ్చిందన్నారు. మళ్ళీ తెలంగాణ ఉద్యమంలో దోబూచులాట మొదలైందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఏర్పడిందని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్‌తో టీపీఎఫ్ పని చేసిందని, తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధించాలనే లక్ష ్యంతో తన కార్యకర్తలను రూపొందించుకుందని, అమరులు గద్దర్ ఆకుల భూమయ్య, మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని, 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. కేసీఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజిలేకుండా సంస్థ పోరాడిందని, ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను, కార్యకర్తలు అరెస్టు చేసి జైలు పాలు చేసిందన్నారు. అయినా కూడా సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకుని ప్రజల్లో పనిచేస్తూనే ఉందని, ఈ క్రమంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకోవడానికి సంసిద్ధమయిందని పిలుపినిచ్చారు. అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 28, 29 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదన కుమారస్వామి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర గట్టయ్య, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కమిటీ నెంబరు బాలసాని రాజయ్య, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, పౌర హక్కుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, ఆదివాసి నాయకులు పొలం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-నేటి పంచాయతీ పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి..**

**మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలలో భాగంగా నేడు జరిగే మూడో విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ తెలిపారు. మల్హర్‌రావు మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను ఆయన సందర్శించి, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామగ్రిని సమగ్రంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రి సరైన విధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీసుకున్నారా లేదా అనే అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులతో మాట్లాడి, పోలింగ్ రోజు విధులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. మెటీరియల్ స్వీకరించిన అనంతరం ప్రతి అంశాన్ని మరోసారి జాగ్రత్తగా పరిశీలించుకుని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పోలింగ్ రోజు శాంతిభద్రతలు, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రమబద్ధమైన పోలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పంచాయతీ పోలింగ్..

**-నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ జరగాలి..**

**-మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం**

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్, రిసిప్షన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మెటీరియల్ పరిశీలిస్తున్న పిఓ, ఓపిఓలతో పోలింగ్ సామాగ్రిని సిబ్బంది పూర్తిగా, జాగ్రత్తగా పరిశీలించు కోవాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. చివరి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి పొరపాటులకు తావులేకుండా నిష్పక్షపాతంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. 27వ తేది ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించ నున్నట్లు, అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ఓటర్ల సంఖ్యను బట్టి అవసరమైన అదనపు సిబ్బందిని నియమించుకుని పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ ప్రత్యేక అధికారి శ్వేత, కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు, కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు, కాటారం డిప్యూటీ తహశీల్దార్ మార్క రామ్మోహన్, కాటారం ఎంపిఓ పిల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**ఖానాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం ఖానాపూర్ మండలంలోని పర్షి తండా, అశోక్ నగర్, దంతే తండా, శాంతి నగర్ గ్రామాలలో మొక్కజొన్న, మిరప పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సీనియర్ శాస్త్రవేత్త డా. ఏ. విజయ భాస్కర్ మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న తొలిదశలో ఆశించే కత్తెరపురుగు నివారణకు వేపనూనె (1500 పి. యం) 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి అని సూచించారు. తీవ్రత ఎక్కువగా గమనించినట్లయితే క్లోరాంట్రానిలిప్రోల్ గుళికలు ఎకరానికి 4 కిలోలు మొవ్వులో వేసుకోవాలి. లేదా 60 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలాగే మిరప శాఖీయ దశలో ఉంది. మిరపలో వేరు కుళ్ళు తెగులు అలాగే ఆకు ముడత ప్రధానమైన సమస్యలుగా గమనించారు. వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందును 3 గ్రాములు లీటర్ నీటిని కలుపుకొని మొదలు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలి. ఆకు ముడత నివారణకు తెల్ల దోమలను అరికట్టడానికి ఎకరాన 15 నుండి 20 పసుపు రంగు జిగురు అట్టలను అలాగే తామర పురుగుల నుంచి కాపాడుకోవడానికి 20 నుండి 30 నీలం రంగు జిగురు అట్టలను పొలమంతటా అమర్చుకోవాలి. అదేవిధంగా రసం పీల్చే పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి. లీ. ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలను సూచించారు. అలాగే వానాకాలంలో వేసిన పత్తి పంటను గులాబీ రంగు పురుగు ఉధృతని తగ్గించుకోవడానికి డిసెంబర్ నెలాఖరులోపు పంటను తీసివేసి ఆరుతడి పంటల వైపు రైతు సోదరులు వెళ్లాలని సూచించారు. రైతు సోదరులు వరి కొయ్యలను కాల్చకుండా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ను వేసుకుని కలియదున్నాలని సూచించారు. అలాగే వరి నార్లు డిసెంబరు 20 వ తేదీ లోపల వేసుకోవాలని సూచించారు. యాసంగిలో చలి ఉధృతికి వరి నారుమడులు ఆకుల అంచున ఎర్రబడడం అలాగే నారు చనిపోవడం అనేది గమనిస్తూ ఉంటాం. నారు మడికి మనం సాయంత్రం పూట కొత్తనీరు ఇచ్చి, పొద్దున్న ఆ నీరు తీసివేసి మళ్లీ కొత్త నీరు పెట్టుకోవాలని, ఇలా చేయడం వల్ల చలి ప్రభావం తగ్గి నారు మడి కూడా ఆరోగ్యంగా ఎదుగుతుందని తెలిపారు. ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా. ఆర్. శ్రవణ్ కుమార్, డా. బి వెంకట రాజ్ కుమార్, బి. శ్రీనివాస్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసి వైస్ చైర్మన్ నాగిరెడ్డి మేడారంలో పర్యటన

- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్.
- మేడారం భక్తుల సౌకర్యల దృశ్య ఆర్టీసి డిపోను సందర్శించిన ఆర్టీసి వైస్ చైర్మన్ నాగిరెడ్డి.
- ఆర్టీసీ,పోలీస్ వ్యవస్థ బలోపేతం దిశగా సమీక్షా సమావేశం.
- బందోబస్తు సిబ్బంది అవసరాలకు ప్రత్యేక ఏర్పాట్లు.










**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల దృష్ట్యా మేడారం ఆర్టీసీ డిపోను టీఎస్ ఆర్టీసీ చైర్మన్ ఏడీజీ నాగిరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సుల ప్రాంగణం, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలు, శుభ్రత, తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లకు సంబందించిన ప్రణాళికను ఆయన పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గత జాతర కన్నా బస్సులు అందుబాటులో ఉన్నందున ట్రాఫిక్ జాం అవకుండా తగిన జాగ్రత్తలపై ఎస్పి తో చర్చించారు. ఆర్టీసీ అధికారులకు నిరంతరం సహకరిస్తున్న పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. జాతర సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని, అలాగే డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదే శించారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా ఆర్టీసీ అధికారులు పోలీసులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. బందోబస్తు సిబ్బంది అవసరాలకు ప్రత్యేక ఏర్పాట్లు. ములుగు జిల్లా ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా బందోబస్తు విధుల్లో పాల్గొనే సిబ్బంది కోసం నివాస క్యాంప్ ప్రాంతాన్ని హెలిప్యాడ్ సమీపంలో పరిశీలించారు. బందోబస్తు సిబ్బందికి వసతి, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాల ప్రణాళికను అధికారులకు సూచించారు. జాతర సమయంలో విధులు నిర్వర్తించే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చాలని సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డి శివమ్ ఉపాధ్యాయ ఐపిఎస్, ఆర్టీసి ఈడిఎం మునిశేఖర్ ఈడి ఈ వెంకన్న, ఈడి సాల్మన్, ఆర్ఎం విజయ భాను, ఆర్ఎం రవి చంద్ర ములుగు డిఎస్పి రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శంకర్, పస్రా సి ఐ దయాకర్, ఆర్ఐ అడ్మిన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పేరుతో ఫేక్ వాట్సప్ క్రియేట్

ఫేక్ వాట్సాప్ మెసేజ్ ను నమ్మి మోసపోకండన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత.** వాట్సాప్ లో జిల్లా కలెక్టర్ ఫోటోను ఉపయోగించి డబ్బులు పంపాలని కోరుతూ నకిలీ సందేశాలు పంపిస్తున్న ఘటనలపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. తన ఫోటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ అధికారులకు, వ్యక్తులకు వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు పంపించాలని అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి లావాదేవీలు చేయవద్దని అధికార లకు, ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో లేదా హోదాను ఉపయోగించి వచ్చే సందేశాలు నకిలీవని, తన తరఫున వ్యక్తిగతంగా గానీ, వాట్సాప్ ద్వారా గానీ డబ్బులు అడగబోనని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ మెసేజీలు అందిన వెంటనే సంబంధిత వాట్సాప్ నంబర్లను బ్లాక్ చేయాలని, సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆ ప్రకటలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# డిసెంబర్ 24 డెడ్ లైన్..

నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్. దివాకర్ టిఎస్.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణ అభివృద్ధి పనులను, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, రహదారులను, ఫ్లోరింగ్ సుందరీకరణ పనులను, జంపన్న వాగు పరిసర ప్రాంతాలను మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో, గుత్తేదారులతో మాట్లాడుతూ డిసెంబర్ 24వ తేదీ లోపు దేవాలయ ప్రాంగణ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహా జాతరకు విచ్చేసే కోట్లాదిమంది భక్తులకు దేవాలయ ప్రాంగణం మహా కళాఖండంగా దర్శనమిస్తుందని ప్రతి భక్తుడికి మధురానుభూతిని కలిగించే విధంగా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఆలయ పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా ఎస్పి

ఫ్లోరింగ్, ప్రాకారం గోడ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ మంగళవారం మేడారం ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా జరుగుతున్న ఫ్లోరింగ్ పనులు ప్రాకారం గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎస్పి పనుల పురోగతిని సమీక్షించారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. పనుల్లో ఆలస్యం జరగకుండ ఉండేందుకు పగలు రాత్రి విరామం లేకుండా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. భక్తుల సౌకర్యం, భద్రత దృష్ట్యా పునర్నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖ అధికారులకు పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని వారికీ విద్యుత్ సదుపాయం కల్పించి రాత్రి సైతం పని చేసే వీలు కల్పించాలని ఆదేశించారు.

## తుది దశ పోలింగ్ కి అంతా సిద్ధం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

**వెంకటాపురం ప్రభాత వార్త.** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించడానికి జోనల్ ఆఫీసర్స్, పిఒ, ఏపీవో, మండల ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ , సహాయ జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నియమించడం జరిగిందని డి.సంజీవరావు, వెంకటాపురం మండల ప్రత్యేక అధికారి ఎన్నికల నోడల్ అధికారి తెలిపారు. వెంకటాపురం మండలంలో మొత్తం 25, 336 ఓటర్లు ఉన్నారని వారిలో 11, 870 మంది పురుషులు, 13, 465 మంది మహిళా ఓటర్లు ఒకరు ఇతర ఓటర్ 17వ తేదీన జరిగే ఎన్నికలలో తమ ఓటు హక్కును ఉపయోగించు కోబోతున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ చేయడానికి 6 కౌంటర్లను , ఒక ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని , సిబ్బంది హాజరు కోసం అటెండెన్స్ కౌంటర్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది, పోలింగ్ మెటీరియల్స్ పోలీస్ కేంద్రాల వద్దకు చేర్చడానికి 8 బస్సులను 8 రూట్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో విధులు నిర్వర్తించే సిబ్బందికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామని , రిటర్నింగ్ అధికారులకు బ్యాలెట్ పేపర్లు , ఇండెలిజిబుల్ ఇంకు, ముద్రలను అందజేయడం జరిగిందని ప్రిసైడింగ్ అధికారులకు స్టాటుటరి , నాన్ స్టాటుటరి మెటీరియల్స్ అందజేయడం జరిగిందని 16వ తేదీ సాయంత్రం వరకు పోలీస్ సిబ్బంది బందోబస్తుతో పోలింగ్ సిబ్బంది పోలి కేంద్రాలకు చేరుకోవడం జరుగుతుందని ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులను సిద్ధంగా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు.

# జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ములుగు జిల్లా చైర్మన్‌గా రెవ్. డా. రోని వనెసిమాస్

గోవిందరావుపేట ప్రభాతవార్త.

ములుగు జిల్లా చర్చ్ ల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా రెవ్. డా. రోని వనెసిమాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ), ములుగు జిల్లా ఆధ్వర్యంలో కమిటీ ఎన్నికలు మరియు నాయకత్వ నిర్మాణ సమావేశం మంగళవారం మండల కేంద్రంలోని జియాన్ సిటీ చర్చ్ లో నిర్వహించబడింది. ఈ సమావేశం ప్రశాంతమైన మరియు ప్రార్థనాత్మక వాతావరణంలో జరగగా, ములుగు జిల్లాలోని వివిధ చర్చిల నుండి వచ్చిన పాస్టర్లు, క్రైస్తవ నాయకులు మరియు ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం క్రైస్తవ నాయకుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం మరియు సంఘ ఆధ్యాత్మిక, సామాజిక, నైతిక అభివృద్ధి కోసం సంయుక్త కార్యా చరణను కొనసాగించడం.ప్రార్థనాత్మక చర్చలు మరియు పరస్పర సమ్మతితో, జాయింట్ యాక్షన్ కమిటీ – ములుగు జిల్లా కోసం క్రింది విధంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ప్రకటించారు: ఎన్నికైన కార్యవర్గ సభ్యులు చైర్మన్ రెవ్. డా. రోని వనెసిమాస్,అధ్యక్షులు (ప్రెసిడెంట్) బిషప్ ఎస్. సామ్యూల్ సన్,ఉపాధ్యక్షులు టి. దాస్, ఉపాధ్యక్షులు పీ. నారాయణ (జకరయ్య),ప్రధాన కార్యదర్శి రెవ్. జెకరయ్య పీటర్, సంయుక్త కార్యదర్శి జే. రవి ఎమ్మాన్యుయేల్,సంయుక్త కార్యదర్శిఎన్. కిరణ్ కుమార్, ఖజానాదారు (ట్రెజరర్)రెవ్. కె. సురేష్,సహ ఖజానాదారుటి. రామయ్య (కృపానిధి), సహ ఖజానాదారుకె. బాబు రావు, నిర్వహణ కార్యదర్శి (ఆర్గనైజింగ్ సెక్రటరీ) రెవ్. ప్రొఫెసర్ బోడా



ఆనందం,ఈవెంట్ ఆర్గనైజర్ పాస్టర్ ప్రేమ్ కుమార్, మీడియా ప్రతినిధి జి. తిమోతీ,కార్యనిర్వాహక సభ్యులు (ఎగ్జిక్యూటివ్ మెంబర్స్)డి. యాకోబు (రాంబాబు) ఎస్. ప్రవీణ్ (మురళి) ఈ సందర్భంగా చైర్మన్రెవ్. డా. రోని వనెసిమాస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఈ కమిటీ, ములుగు జిల్లాలోని క్రైస్తవ సంఘం సంక్షేమం కోసం ఐక్యతతో కలిసి పనిచేయడానికి తమ నిబద్ధతను వ్యక్తం చేసిందనీ. చర్చిల మధ్య శాంతి, సామరస్యము, సహకారాన్ని ప్రోత్సహిస్తూ, ఆధ్యాత్మిక మరియు సామాజిక సవాళ్లను ఎదుర్కోవడంలో సంయుక్త కార్యాచరణ, నైతిక నాయకత్వం, మరియు సామూహిక బాధ్యత యొక్క ప్రాముఖ్యతను పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశం, నూతనంగా ఎన్నికైన కమిటీకి మరియు వారి భవిష్యత్ కార్యాచరణలకు దేవుని జ్ఞానం, ఐక్యత మరియు మార్గదర్శకత్వం కలగాలని ప్రార్థనతో ముగిసింది.

## ఏటూర్‌నాగారం వార్త

## మంత్రి సీతక్కను కలిసి ఆశీర్వాదం తీసుకున్న సుమలత

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలం పస్రాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన భూక్య సుమలత మంగళవారం పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కని మరియు డిసిసి ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి,వాళ్ళ ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ, మంత్రి సీతక్క అండదండలతో పసర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల పిఎసిఎస్ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా అధ్యక్షుడు,దాసరి సుధాకర్, సప్పిడి సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు వ్యవసాయానికి నీటి సమస్య రావొద్దు

మంగపేట డిసెంబర్15, ప్రభాతవార్త.



ఖరీఫ్ వరి సాగు సమయానికి కొత్త తూమ్, సెటర్స్ నిర్మాణం పనులు జరుగుతుందన్నారు. ఇరిగేషన్ ఇఈ సూచనలతో అండర్ వాటర్ డైవర్స్(నీవి) సిబ్బందితో తాత్కాలిక పనులు పూర్తి చేపించినందుకు మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలం లోని నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోనీ మల్లూరు వాగు ప్రాజెక్టు కుడి కాలువ తూము లింకేజి తెగిపోవడం తో గత కొంత కాలంగా ప్రాజెక్టు కు ఇరువైపులా వున్నా అన్నదాత రైతన్నలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క స్పందించి పక్కన వున్నా ర్నాష్ట్ర లోని విశాఖపట్నం నుండి ప్రొఫెషనల్ అండర్ వాటర్ డైవర్స్ నలుగురు బృందం తో నిన్న మరమ్మత్తులు చేపట్టాగా యుద్ధ ప్రాతి పాధికన ఇరిగేషన్ అధికారుల సూచనల మేరకు దాదాపు గా పూర్తికానుంది తదుపరి కొత్త తూము కుడా ఏర్పాటు చేసి సెటర్స్ నిర్మాణం కుడా జరుగుతుంది అని స్థానిక నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్, మల్లూరు ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్,గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బసరికాని నాగార్జున,అన్నలా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను దర్శించుకున్న పరదేశీయులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయం ను మంగళవారం నార్వే, అమెరికా, దేశాలకు చెందిన కట్రీస్ ఆర్ మదర్వేల్, రాధవన్, భుపేందర్ కత్రీ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ విశిష్టత గురించి స్టేట్ గైడ్ కరుణానిధి, టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు. ఈ సందర్భంగా విదేశీయులు మాట్లాడుతూ అలనాటి కాకతీయుల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయం ఈనాటి తరానికి ఆదర్శనీయమన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు, వారి వెంట టూరిస్ట్ పోలీస్ లు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## మేడారం జాతరకు బస్ సర్వీసులు నడిపేందుకు చర్యలు

### నాలుగు నెలల్లో బస్సు డిపో నిర్మాణ పనులు పూర్తి

### బస్ డిపో నిర్మాణంతో సరిహద్దు రాష్ట్రాలకు ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది

### టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి వై నాగిరెడ్డి ఐపీఎస్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 16:** ఏటూర్ నాగారం లో బస్ డిపో నిర్మాణంతో సరిహద్దు రాష్ట్రాలకు ,ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, మరో నాలుగు నెలల్లో బస్సు డిపో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి .వై .నాగిరెడ్డి ఐపీఎస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ నందు నిర్మిస్తున్న బస్ డిపో నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న మేడారం జాతరకు ఏటూర్ నాగారం బస్ డిపో నుండి బస్ సర్వీస్ లు నడపబడుతాయని ఆయన తెలిపారు. బస్ డిపో నిర్మాణానికి నాలుగు కోట్ల 99 లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామని త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిపోలో 50 బస్సులను అందుబాటులో ఉంచుతామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతామని ఆయన తెలిపారు.



## రాష్ట్రస్థాయి క్రీడాకారున్ని సన్మానించిన మంత్రి సీతక్క

వెంకటాపూర్ (రామప్ప)ప్రభాతవార్త :



మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన గోగు శేషు రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక కాగా మంగళవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క శేషును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ములుగు జిల్లా పేరును నిలబెట్టేలా క్రీడాకారులు ప్రతిభ చూపాలన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పించేలా కృషి చేస్తామన్నారు. కాగా కరీంనగర్ జిల్లాలో ఈనెల 25 నుంచి 27 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో శేషు పాల్గొననున్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కబడ్డీ చైర్మన్ పైడాకుల అశోక్, అధ్యక్షుడు భూక్య రవీందర్, కార్యదర్శి పోలేపోక జనార్దన్ ,ఉపాధ్యక్షుడు చింత కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కట్టేకోళ్ల వెంకటేష్, అసోసియేషన్ బాధ్యుడు గోగు రాజయ్య, మద్దెల నవీన్ సీనియర్ క్రీడాకారులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను...

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 16

స్థానిక సంస్థలో ఎన్నికలలో భాగంగా అమ్మను బోలు గ్రామాల్లో బీ ఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొంపెల్లి సైదులు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకొని అమ్మనబోలు గ్రామ ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారు కోరిన విధంగా మంచి పరిపాలన ఇస్తానని నమ్మకాన్ని వమ్ము చేయనని సందర్భంగా అన్నారు. ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సేవాభావంతో విధులు నిర్వర్తించాలి

**సిబ్బందికి టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి , ఐపీఎస్ ఉద్బోధ**

**సెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మంగళవారం మేడారం జాతర కోసం టీజీఎస్ ఆర్టీసీ సన్నద్ధత సమావేశం శ్రీ దర్శనం విజయభాను, రీజినల్ మేనేజర్ , వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) వై. నాగిరెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. టి జి ఎస్ ఆర్ టి సి , బస్ భవన్ నుంచి మేడారం జాతర పనులు పర్యవేక్షి ంచడానికి వచ్చిన అధికారులను , వరంగల్ రీజియన్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా టీజీఎస్ఆర్టిసి మొత్తం 3495 బస్సులను రాష్ట్రంలోని అన్ని జిల్లాల లో ని మొత్తం 50 ఆపరేటింగ్ పాయింట్ల నుండి బస్సులను నడుపుతోంది అని, సుమారు 7000 మంది డ్రైవర్లు, వెయ్యి మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది అందరూ కలిసి సుమారు పదివేల మంది పనిచేయనున్నారని, వీరందరూ కూడా ఈ మహా జాతరలో సేవా భావంతో విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించాలని తమ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి సూచించారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని టి జి ఎస్ ఆర్ టి సి అధికారులకు ఆయన దశ, దిశా నిర్దేశం చేశారు. జాతరలో సిబ్బందికి కేటాయించిన స్థానాలలో అందరూ తప్పక విధులు నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. భక్తులకు నిస్వార్థమైన సేవలు అందించి... సంస్థకు మంచి పేరును తీసుకురావాలన్నారు. మేడారం జాతరకు మహాలక్ష్మీ త్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని,




సిబ్బంది దీనిని ఒక ఛాలెంజ్ గా తీసుకుని జాతరలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.జీరో ఫెయిల్యూర్స్ తో పాటు యాక్సిడెంట్ ఫ్రీగా జాతర జరిగేలా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రైవర్లు ప్రమాదాలకు అవకాశం కల్పించవద్దని, భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. మేడారం మహా జాతరలో దాదాపు 10 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని, వారికి వసతి సౌకర్యం, భోజన విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీ జి ఎస్ ఆర్టీసీ పీ.వీ. మునిశేఖర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్, సి.హెచ్. వెంకన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్, ఏ. శ్రీధర్ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (మార్కెటింగ్ అండ్ కమర్షియల్), ఆర్ కవిత చీఫ్ సివిల్ ఇంజనీర్, సంతోష్ రీజినల్ మేనేజర్ మహబూబ్ నగర్, జాన్ రెడ్డి రీజినల్ మేనేజర్ నల్గొండ రీజియన్, పి.కిరణ్ సీనియర్ లాఆఫీసర్, బి. వెంక రెడ్డి ఎస్ ఎం ఐటి 2, ఆర్. మధుసూదన్ ఎస్ ఎం ఐటి3, టి శ్రీనివాసరావు డిప్యూటీ రీజినల్ మేనేజర్ గ్రేటర్ హైదరాబాద్ జోన్, కె. భానుకిరణ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) వరంగల్, పి. మహేష్ డిప్యూటీ రేషనల్ మేనేజర్(మెకానికల్), వరంగల్, పి అర్పిత వరంగల్ 1 డిపో మేనేజర్, ఎం రవిచందర్ వరంగల్ 2 డిపో మేనేజర్, మరియు సూపర్వైజర్లు, ముఖ్య ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవు

**..ప్రభాతవార్త సుబేదారి**



: గడిచిన 10 ఏళ్లలోకంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రతి కాలనీ అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు.మంగళవారం రోజున నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారితో కలిసి 54 వ డివిజన్ శ్రీనగర్ కాలనీ వద్ద రూ.2 కోట్లతో మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటుకు మరియు 9 వ డివిజన్ కాకతీయ కాలనీలో రూ.47 లక్షలతో సైడ్ డ్రైన్ మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు0 ఏళ్లుగా జరుగని పనులు గడిచిన రెండేళ్లుగా చేస్తున్నామని ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తే రానున్న రోజులో నూరుశాతం పనులు పూర్తిచేస్తామని తెలిపారు.నగరంలో ప్రధానంగా పార్క్ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు.గడిచిన రెండేళ్ళుగా నగరంలో చాలా వరకు కబ్జాలు తగ్గాయని,ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు గుంటి రజిత శ్రీనివాస్,చీకటి శారద ఆనంద్,డివిజన్ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ,ఎండీ జాఫర్ మరియు ఆయా డివిజన్ కాలనీల ప్రజలు,కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నాలుగు మండలాల్లో మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**హనుమకొండబ్యూరో: డిసెంబర్ 16.**

.హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు బుధవారం జరుగుతుండగా ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి మూడో విడత ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన పిఓ, ఓపిఓల రిపోర్టింగ్ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అప్పటివరకు ఎంతమంది రిపోర్ట్ చేశారని అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో ఆయా పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులను తీసుకున్న పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించారా



అని రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించబడినట్లు మొబైల్ ఫోన్ కు వచ్చిన సందేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వాహన సదుపాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్, పోలింగ్, కౌంటింగ్ అంశాల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

## ది కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ కల్పలత సూపర్ బజార్ ఆకస్మిక తనికి



**ప్రభాతవార్త సుబేదారి:**

హనుమకొండ జిల్లా ది కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ కల్పలత సూపర్ బజార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మొదటగా ఎమ్మెల్యే గారు వెళ్లిన వెంటనే కార్యాలయంలో సిబ్బంది లేకపోవడం వల్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.రిజిష్టర్ లో 7 గురు సిబ్బంది ఉన్నప్పటికీ కేవలం ముగ్గురు మాత్రమే హాజరవడం అందులో ఇద్దరు మాత్రమే విధులలో ఉండటం ధ్వజమెత్తారు.ఎమ్మెల్యే రికార్డులు,రిజిస్టర్,జమ,ఖర్చు తాలూకా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఎమ్మెల్యే తనికీలలో ప్రధానంగా దృష్టికి వచ్చిన అంశాలు : గతపాలకుల చేతిలో ఇంకా కీలు బొమ్మల్లా వ్యవహరిస్తూ సభ్యత్వ నమోదులో ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని తనికీలలో స్పష్టంగా కనిపించాయి. సభ్యత్వ నమోదుకు చెల్లించిన రుసుము మొత్తాన్ని పక్కదారిలో ఉపయోగించి వాటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవు. కల్పలత సూపర్ బజార్ పాలకమండలి సభ్యులు తమ స్వప్రయోజనాలకు డీజిల్,పెట్రోల్ గడిచిన 3 ఏళ్లుగా వాడుకున్నారని వాటికి ఎటువంటి అనుమతులు లేవని,డీజిల్ డబ్బులు కూడా చెల్లాయించలేదని దృష్టికి వచ్చాయి. కో ఆపరేటివ్ ఆదినంలో నడుస్తున్న పెట్రోల్ బంక్ లో 10 మంది సిబ్బంది పేరుతో నెలకు 10000/ ల చొప్పున జీతాలను తీసుకుంటున్నారు. జీతాలు తీసుకుంటున్న వారి వివరాలు రిజిస్టర్ లో ఉన్నప్పటికీ వారి సంతకాలు లేవు.తనికీలా అనంతరం రిజిస్టర్ లను వెంటనే జప్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ ద్వారా వివరించారు.ళిదీవీ గారు కార్యాలయం చేరుకుని పరిశీలించారు.

## ప్రపంచ ఐక్యతను, స్నేహాన్ని పెంపొందించడమే ఇస్కఫ్ లక్ష్యం

**డిసెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సమాజంలో భిన్న సంస్కృతులు, అనేక భాషలు, ఆచార అలవాట్లు కలిగిన విభిన్న ప్రజల మధ్య ఐక్యత కొరకు భారతదేశంతో స్నేహ సంబంధాలు కలిగి ఉండే ప్రపంచ దేశాల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించి మన సంస్కృతి పట్ల, విశ్వాసాల పట్ల సానుకూల వైఖరి కలిగి ఉంటూ స్నేహభావంతో విశ్వ మానవ కళ్యాణం కొరకు ఇండియన్ కల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ ఇస్కఫ్ పనిచేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం హనుమకొండలో ఇష్కఫ్ సభ్యత్వ చేర్పింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరునవ్వు పలకరింపు, స్నేహ భావం ఆధునిక యుగములో కొరబడుతుందని పేర్కొన్నారు. ఇస్కఫ్ ఆర్గనైజేషన్ ద్వారా దేశాల మధ్య సంస్కృతుల మధ్య, భిన్న భాషలు మతాల మధ్య సామరస్యాన్ని, స్నేహాన్ని పెంపొందింప చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న హనుమకొండ జిల్లా ఇష్కఫ్ మహాసభను, జనవరి 18న హైదరాబాదులో జరుగు ఇష్కఫ్ రాష్ట్ర



మహాసభను, జనవరి 30, 31న చెన్నైలో జరుగు ఇండియన్ కల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇష్కఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేదునూరి రాజమౌళి, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ఇస్కప్ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్ కుమార్, నవ చైతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, ఉస్మాన్ పాషా, సూర్యం వెంకటేశ్వర్లు, నగరబోయిన కావేరి తదితరులు పాల్గొన్నారు.

## నేడే దామెర మండలంలో స్థానిక ఎన్నికలు

**డిసెంబర్ 16, ప్రభాతవార్త,**

దామర మండల్ :దామెర మండలంలో మూడో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలుఅవుతుంది అని తెలిపారు. దామెర మండలంలో 14 సర్పంచ్ స్థానాలు ఉన్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికల పోలింగ్ జరగనుంది.



# పురుషుల కుటుంబ నియంత్రణ సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు

వరంగల్ సిటీ డిసెంబర్ 16 ప్రభాతవార్త



పురుషుల కుటుంబ నియంత్రణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ సి.కె.ఎం ఆసుపత్రి అనుబంధ ఉర్సు ఆసుపత్రిలో డా.కృష్ణారావు ఆధ్వర్యంలో పురుషులకు కుటుంబ నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి . సాంబశివరావు పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పురుషులకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు 15 మంది పేరు నమోదు చేసుకొన్నారని తెలిపారు. పురుషులకు చేసే వేసేక్టమీ ఆపరేషన్ సాధారణమైనదని ఎలాంటి కోత కుట్లు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్ అని అన్నారు. ఈ ఆపరేషన్ చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని వాళ్ళ సాధారణమైన జీవితము గడపవచ్చుని అన్నారు. పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపు తున్నారని గుర్తు చేశారు. పురుషులు ముందుకు వచ్చి వేసేక్టమీ ఆపరేషన్ చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డా.ప్రతీక్, డిప్యూటీ డెమో, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .

# వరంగల్ వార్త

# ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి

## - కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :




కాకతీయ విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ వేడుకలలో భాగంగా, తెలుగు విభాగం విద్యార్థి వ్యవహారాల విభాగం (డీన్) సంయుక్తంగా "తెలంగాణ చరిత్రలో ప్రజా ఉద్యమాలు (1969-2025)" అనే మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ఉద్యమాల చరిత్ర, వాటి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం, ప్రజా చైతన్యాన్ని మరింతగా బలపరచడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రో. రామచంద్రం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి, తెలుగు విభాగాధిపతి డా.మామిడి లింగయ్య, డా.చిర్ర రాజు, పాలక మండలి సభ్యులు, డా. కర్రె సదాశివుడు, డా. స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు. కేయూ స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం విద్యార్థులకు తెలంగాణ ప్రజా ఉద్యమాల చరిత్రను చేరువ చేసే ఒక చారిత్రక వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# బిజెపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన గరికపాటి

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

నర్సంపేట బిజెపి నూతన కార్యాలయాన్ని నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు,మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ ,మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్,ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,అజ్మీరా శ్రీను ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్,రంగాపురం సర్పంచ్ ఓరుగంటి మాధురిరాజు,బీజేపీ సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వీ రాజ్, వనపర్తి మల్లయ్య, శీలం సత్యనారాయణ,జిల్లా నాయకులు,వివిధ మండలాల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు,ప్రధాన కార్యదర్శులు,కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అరాచకాలను ప్రశ్నిస్తే సస్పెండా?

నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా పార్టీ ముసుగులో అరాచకాలు సృష్టిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న వ్యక్తులను ప్రశ్నిస్తే తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం ఏమిటని మండలంలోని నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక పైడి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో జెండా మోస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజల చేత మమేకమై పార్టీ కోసం పార్టీ మునగడ కోసం కృషి చేస్తున్న నన్ను ఇటీవల ఇలా పిరాయింపు పేరుతో కాంగ్రెస్ పార్టీలో చేరిన కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసేందుకు ప్రజల ను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రభుత్వ పథకాలను సైతం పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తుండడాన్ని గమనించిన తాను ఆ వ్యక్తులను ప్రశ్నించినందుకే నాపై మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డితో పాటు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి తప్పుడు ఆరోపణలు చేసి తనను సస్పెండ్ చేసే విధంగా వ్యవహరించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో నారక్కపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు రావడానికి కృషి చేసిన తనపై అధిష్టానం ఇలా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నారక్కపేట గ్రామమే కాక మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే తంతు జరుగుతుందని ఇలాంటి పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడే వ్యక్తుల మాటలను నమ్మి అసలైన కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సస్పెండ్ చేసి పార్టీ బలహీనపడే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. నేను నాటికీ నేటికీ కాంగ్రెస్ కుటుంబ సభ్యుల్ని తప్ప మరో పార్టీకి వెళ్లే పార్టీలు మార్చే వ్యక్తిని కాదని పత్రికా దృష్టికి పైడి తీసుకొచ్చారు.

# ఓటర్లను ఆకట్టుకునేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు

## -కలెక్టర్ సత్య శారదా దేవి

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. చెన్నారావుపేట మండలాన్ని మంగళవారం సందర్శించారు. ఇందుకు సంబంధించిన పలు అంశాలు తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. మండలంలోని ఉప్పరపల్లి, తిమ్మరాయిని పహాడ్ గ్రామాల్లో హరిత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇట్టి కేంద్రాల్లో ఆకుపచ్చని తోరణాలు స్వాగతం పలికేలా గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వయోవృద్ధులు దివ్యాంగుల కోసం వీల్ చైర్లను అందుబాటులో ఉంచామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అన్నారు. వీటితో పాటు మిగతా కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, తహసిల్దార్ అలీ తదితరులు ఉన్నారు.

# ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్స్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :



ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) వారి ప్రాజెక్టు "ఏ స్టడీ ఆన్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ ఇన్ ఐపిపిబి" ఎంబీఏ విద్యార్థులు విజయం సాధించి న్యూఢిల్లీ నుంచి ఇంటర్ షిప్‌కి సంబంధించిన సర్టిఫికెట్లను ఎంబీఏ ఫైనల్ ఇయర్‌కి చెందిన మొత్తం 7మంది విద్యార్థులు పొందారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్.జితేందర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు లైవ్ ఎక్స్పీరియన్స్ ఇన్ కమ్యూనికేషన్ విత్ కస్టమర్స్ ఇన్ వర్కింగ్ బ్యాంక్ సాధించారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ డా.బి.ప్రసాద్, డా.సురేష్, డా.గిరి ప్రసాద్, డా.సోమశేఖర్, ట్రైనింగ్ ప్లేస్మెంట్ సభ్యులు డాక్టర్ నహీదా పర్వీన్ పాల్గొన్నారు. ఈ ఇంటెన్షిప్ సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు ఉప్పు కీర్తన, ఆరే మనీదీప్, నల్ల సంజయ్ చంద్ర, నిహారిక, సంధ్యారాణి, ప్రసన్న సుష్మితలను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా యూఎస్ వారికిట్ల బహుకరణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :




శ్రీ చైతన్య స్కూల్‌లో మంగళవారం జరిగిన నేషనల్ ఏడునోటేక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ నాసా వారి కిట్ల బహుకరణ ప్రోగ్రాంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భౌతికశాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లోకల్ ఇస్రో కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.జితేందర్ పాల్గొని విద్యార్థులకు నాసా వారికిట్లని బహుకరించారు. ఈసందర్భంగా డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సైన్స్ అండ్ పరిశోధన పట్ల ఆసక్తి ఉండాలని, అందరూ ఒకే విధమైన ఆలోచనతో కాకుండా ఇన్నోవేషన్‌తో కూడుకున్న ఐడియాలతో గోల్స్‌ని సెట్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, అధ్యాపకులు నాగేశ్వర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేయూ వీసీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆకస్మిక సందర్శన

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :



విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల తరగతుల నిర్వహణ, ప్రయోగశాలలు, గ్రంథాలయం, అధ్యాపకుల బోధనా విధానాలు, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు వైస్ ఛాన్సలర్ వెంట ఉన్నారు.

# 20న సర్పంచ్, వార్డుసభ్యుల పదవీప్రమాణ స్వీకారం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఈ నెల 20వ తేదీన ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థుల పదవీప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలిసిందిగా ఆదేశించినట్లు తెలిపారు.

# నేడు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో 144సెక్షన్ అమలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*

నేడు (బుధవారం) జరగనున్న మూడవ విడత ఎన్నికల సందర్భంగా శాంతి భద్రత, క్రమశిక్షణ, ప్రశాంతతను కాపాడేందుకు, 3వ దశ ఎన్నికలు



జరుగుతున్న ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీ ఉదయం 10గంటల వరకు లేదా లెక్కింపు పూర్తయ్యి అన్ని ఎన్నికల సామగ్రి సురక్షితంగా నిల్వచేసే వరకు పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో 144సెక్షన్ వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# భక్తాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్‌చాలీసా పారాయణం

*జనగామ కల్చరల్, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



జనగామ భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం జనగామ రైల్వేస్టేషన్ ప్రాంతంలోని అమ్మబావి ఉప్పలమ్మ సహిత భక్తాంజనేయ దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, చందనం, పత్రపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామలో ప్రతీ మంగళవారం రోజు ఒక్కో దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించాలని సంకల్పించినట్లు, వీలైనంత మేర మహిళలు తరలివచ్చి పారాయణంలో పాల్గొనాలని వారు కోరారు.



# ఎమ్మెల్యే కడియంను కలిసిన మండేలగూడెం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు

*రఘునాథపల్లి, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*

ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికల్లో మండేలగూడెం గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన సర్పంచ్ డ్యాగల రాజశేఖర్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మంగళవారం వారి స్వగృహంలో కలిసి



పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. గ్రామఅభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చంద్రరెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్, వార్డు సభ్యులు, నాయకులు గ్రామస్థులు, కార్యకర్తలు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన శివాజీనగర్ సర్పంచ్

*రఘునాథపల్లి, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*

ఇటీవల వెలువడిన స్థానిక సంస్థల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీని గెలుపొందిన శివాజీనగర్ సర్పంచ్ శివరాత్రి సంధ్య కిషన్ జిల్లా గ్రంథాలయ



చైర్మన్ మారజోడు రాంబాబు, లింగాల జగదీశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెమిడి సోమలక్ష్మి, శివరాత్రి ఘట్టమ్మ, బొంత మల్లమ్మ, కాప్సి రజిత, పొన్నాల అశోక్, వల్లపురాజు, పల్లపు లక్ష్మి, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తాత్కాలిక పద్ధతిన బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

*నర్మెట, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



నర్మెట మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో తాత్కాలిక పద్ధతిన పీజీటీ కామర్స్ బోధించేందుకు గాను అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు ఈనెల 19న ఉదయం 10గంటలకు డెమోకు సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. కాగా, ఒక పీరియడ్‌కు రూ.182లు చెల్లించడం జరుగుతుందని, పూర్తి వివరాలకు 9676959203 నంబర్‌ను సంప్రదించాలని తెలియచేశారు.

# జనగామ వార్త



# ఎస్సీ,ఎస్టీ కేసు నమోదుచేయాలి

*బచ్చన్నపేట, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*

అసభ్య పదజాలంతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని స్థానిక పోలీసులకు నాగిరెడ్డిపల్లి దళిత మహిళలు ఫిర్యాదు చేశారు. పోలీసులకు వారు చేసిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి...



నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాతిరెడ్డి శశిధర్ రెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వద్ద అసభ్య పదజాలంతో దళిత మహిళలను దూషించాడని, ఈ విషయమై నాగిరెడ్డిపల్లి పెద్దమనుషులు, దళిత మహిళలు దళితులు తాతిరెడ్డి శశిధర్‌రెడ్డి ఇంటికి వెళ్లి ప్రశ్నించగా అతని భార్య తాతిరెడ్డి భవానిరెడ్డి సైతం అసభ్య పదజాలంతో దూషించారన్నారు. అంతేకాకుండా, అదే గ్రామానికి చెందిన దూదేకుల షాదుల్లా దళిత మహిళలను నాఆటో లో ఎలా ఎక్కుతారో అని అసభ్య పదజాలంతో వారిని తిట్టారని మంగళవారం బచ్చన్నపేట ఎస్ఐ హమీద్‌కు ఫిర్యాదు చేశారు. దళితులను అసభ్య పదజాలంతో దూషించిన వారిపై చట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# 26 గ్రామపంచాయతీల ఉపసర్పంచ్‌ల వివరాలు

*బచ్చన్నపేట, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*

బచ్చన్నపేట మండలంలోని 26 గ్రామపంచాయతీలకు ఉప సర్పంచ్‌లను ఎన్నుకున్నట్లు ఎంపీడీఓ మమతాబాయ్ తెలిపారు. మండలకేంద్రంలోని కార్యాలయంలో ఆలింపూర్ గ్రామానికి మామిడాల ప్రభాకర్, బచ్చన్నపేట - బైరి రజిత, బండనాగారం -మానేపల్లి మల్లయ్య, బసిరెడ్డిపల్లి - పంజాల కర్ణాకర్, బోనకొల్లూర్ - పల్లపు శ్రీనివాస్, చిన్నరామచర్ల - కంతి యాదయ్య, దబ్బగుంటపల్లి -చెర్వాల లక్ష్మీనారాయణ, గంగాపూర్ - జీలకర కుమారస్వామి, గోపాల్ నగర్ - చింతల కర్ణాకర్, ఇటుకాలపల్లి - మహ్మద్ ఉస్మాన్‌పాషా, కట్కూర్ - దూల్మిట్ట వర్ధయ్య, కేసిరెడ్డిపల్లి - చింతల రాజు, కొడవటూరు - గంగం దయాకర్‌రెడ్డి, కొన్నె - చల్ల కమలాకర్, లక్ష్మాపురం - పిడుగు మహేష్, లింగంపల్లి - మేడబోయిన నవీన్, మనసాన్‌పల్లి - పందుగ శ్రీకాంత్, నాగిరెడ్డిపల్లి - చెట్కూరి రాజు, నక్కవానిగూడెం - కామిడి తిరుపతిరెడ్డి, నారాయణపురం - పొన్నబోయిన క్రాంతికుమార్, పడమటికేశ్వాపూర్ - తాడెం నరేందర్, పోచన్నపేట - ఉమేష్‌చంద్ర, సాల్వాపూర్ - వల్లూరి కిష్టయ్య, తమ్మడపల్లి - గొలనుకొండ నాగరాజు, వీఆర్ఎస్ నగర్ - వెంకట్రాం సంతోష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆయాగ్రామాల వార్డు సభ్యులు సర్పంచ్‌లతో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని చెప్పారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన వేముల సాగర్

*బచ్చన్నపేట, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ముదిరాజ్ కాలనిలో ప్రజలు నీటి సమస్య



ఉందని చెప్పగానే కాలనీ ప్రజలకు నీటి సమస్య లేకుండా చేస్తానని మహిళలకు మాట ఇచ్చిన సాగర్ గెలుపు ఓటములు సహజం... ప్రజా తీర్పును గౌరవిస్తూ ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజ్ కాలనిలో బోర్ ఫ్రెషింగ్ చేయించి సాగర్ కాలనీ ప్రజలు నీటి సమస్యను తీర్చారు. ఈసందర్భంగా కాలనీలో నీటి సమస్య తీర్చినందుకుగాను సాగర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## -పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

## -జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జిల్లాలో 3వ విడతలో బుధవారం నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పటిష్టంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో, నెక్కొండలోని మహేశ్వరి గార్డెన్స్ లో, ఖనాపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ లో, చెన్నారావుపేట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను వేర్వేరుగా మండలాలవారిగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్



డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్‌ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితాలు, ముద్రలు, ఫారాలు తదితర ఎన్నికల సామాగ్రి సమయానికి, పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో గందరగోళం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసేలా సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన చోట వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, సుమా, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారులు ఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మాదన్నపేట కాలువలో మహిళ మృతదేహం లభ్యం

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



నర్సంపేట మండలంలోని మాదన్నపేట శివారులో గల కాలువలో ఓ మహిళ మృతదేహం లభ్యం అయింది. లభ్యమైన మృతదేహం మహిళ వృద్ధురాలిగా తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. మంగళవారం ఉదయం కల్లు గీసేందుకు ఓ గౌడ్ చెట్టు ఎక్కడంతో మహిళ మృతదేహం కనపడినట్లు సమాచారం. మహిళ వివస్త్రగా ఉండటంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ క్రమంలోనే విషయం బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక పోలీసులకు సమాచారం అందించగా. పూర్తి సమాచారం పోలీసుల విచారణ అనంతరం తేలనుంది.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం వైద్య విద్యార్థులు మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వెల్కమ్ కాలేజీ డే సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్యవృత్తి అనేది అతి పవిత్రమైనది, భగవంతుడి తర్వాత ప్రజలు కొలిచేది డాక్టర్ని మాత్రమే కాబట్టి విద్యార్థులు ఇప్పటినుంచే మంచి క్రమశిక్షణతో మంచి ఆరోగ్యంతో వైద్య విద్యను నేర్చుకొని ప్రజలకు అందుబాటులో ఉండి సరైన వైద్యాన్ని అందించడానికి ఈ నాలుగున్నర సంవత్సరాలు కష్టపడి పూర్తి చేయాల్సిఉందిగా కోరారు. ఈ ముగింపు సమావేశం సందర్భంగా గత మూడు రోజుల నుంచి ప్రొఫెసర్లు, సిబ్బంది, వైద్య విద్యార్థులు క్యారమ్స్ చెస్, బాడ్మింటన్, టెన్నికాయిట్, రన్నింగ్, త్రో బాల్ మొదలైన ఆటలు సీనియర్, మరియు జూనియర్ లెవెల్ లో పాల్గొన్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో గెలుపొందిన పలువురికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువు కొమ్ము తండాలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ వర్గాల మధ్య ఘర్షణ

### పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరు వర్గాలు

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య ఘర్షణ జరిగిన సంఘటన మండలంలోని చెరువుకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామంలో రోడ్డుపైన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చలిమంట మంటలు కాగుతున్నారు. అటువైపుగా వస్తున్న బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాలకు సర్పంచ్ అభ్యర్థి విషయంలో మాట మాట పెరిగి ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. అక్కడ ఉన్న చలి మంటల కర్రలతో దాడికి దిగారు. దీంతో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన నాయకులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. కాగా బాధిత బిఆర్ఎస్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గ్రామానికి చేరుకొని నాయకులను పరామర్శించారు. బిఆర్ఎస్ నాయకుల పై దాడిని తీవ్రంగా ఖండించారు.

## అయ్యప్పకు వెయ్యి 16 మట్టి కుండ కలుశాలతో అభిషేకం

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో దేవాలయ రజతోత్సవాల వేడుకలను పురస్కరించుకొని స్వామి పంచలోహ విగ్రహానికి 1016 కలుశాలతో మంగళవారం అభిషేకాన్ని నిర్వహించారు. వరంగల్ భద్రకాళి దేవస్థానం అర్చకులు మల్లాంజ్జల రామకృష్ణ శర్మ బృందంచే నిర్వహించిన హోమగుండం, 1000 కలుశాల స్థిర పూజలో గంగా జలానికి పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలతో పూజలు జరిపించగా మట్టి కుండ పాత్రలో అట్టి పూజ ద్రవ్యాలు స్వామివారి పంచలోహ విగ్రహానికి పూజలు నిర్వహిస్తూ నవధాన్యాలతో హోమగుండం సహస్ర పూజా లో అగ్నికి ఆహుతి చేయగా అయ్యప్ప స్వామి మాల ధరించిన మాలధర స్వాములు భక్తులు స్థల దాతలు అన్నదాతలు అర్చకులు గురుస్వాములు పాల్గొనగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ స్వామివారి విగ్రహానికి అభిషేకం చేయడం జరిగింది. అన్నదాతలు మామిడి పద్మసదనందం దంపతుల కుమారుడు కళ్యాణ్ గీతాంజలి పెళ్లిరోజు సందర్భంగా మాట అంకి సౌందర్య సమ్మయ్య దంపతుల కుమారుడు శ్రీనివాస్ శ్రీదేవి లక్ష్మణమూర్తి లావణ్య, హిమాన్సు పుట్టినరోజు సందర్భంగా నర్సంపేట ఎఫ్‌ఎంసి జి డిస్ట్రిబ్యూటర్స్ దేవాలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాముల ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం దోమ కుంట్ల సదానందం చింతల నిరంజన్ దుబ్బ రమేష్ చిలువేరు వెంకట్రాజ్యం బండారుపల్లి చెంచారావు పిన్న రామనాథం పాలకుర్తి శ్రీనివాస్ చకిలం కృష్ణమూర్తి వజినేపల్లి వెంకటేశ్వర్లు అనంతుల రామనారాయణ పబ్బ రమేష్ వజినే పెల్లి శ్రీనివాస్ తక్కలపల్లి యుగంధర్ రావు భూపతి లక్ష్మీనారాయణ మాదారపు రవీందర్ ఇరుకుల్లా కోటేశ్వర్ రావు శింగిరికొండ వేణుగోపాల్ మల్యాల రాజు కోమండ్ల భూపాల్ రావు మదనపెల్లి సత్యనారాయణ ప్రతాప్ అనే శ్రీకాంత్ దొడ్డ వేణు గండు రవి ఇరుకుల్ల శ్రీనివాస్ బాదం అనిల్ చింతల క్రాంతి రెడ్డి శ్రీరామ్ కిరణ్ శింగిరికొండ రామ్ రాజ్ పాలకుర్తి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుల దాడి అమానుషం

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేయగా తీవ్రంగా గాయపడిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రౌడీ రాజకీయం చేస్తున్నారు. ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తూ ఇప్పటికి పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే దొంతి ఎన్ని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారాల్లో ఇందిరమ్మ ఇళ్ల ముచ్చట తప్పా అభివృద్ధి పై ఊసెత్తడం లేదు. ప్రచారంలో గిరిజనలు ఏం అభివృద్ధి చేశారని కాంగ్రెస్ నాయకులను నిలదీయడంతో దాడులకు పాల్పడుతున్నారు. ప్రశ్నించిన గ్రామస్తులపై రౌడీషీట్లు నమోదు చేయండి పోలీసులకు హుకుంలు జారి చేస్తున్నారు. నిన్న రాత్రి దాడి జరిగిన మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడి జరిగితే ఇప్పటివరకు ఏ ఒక్క పోలీస్ అధికారి కూడా వెళ్లలేదు. నర్సంపేట రూరల్ మండలంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రచారం చేస్తున్నాడన్నారు. దీనిపై నర్సంపేట పోలీస్ అధికారులకు నేను ఫిర్యాదు చేయగా వారు తిరిగి నాపై కేసు నమోదు చేస్తా అంటున్నారు. ఇప్పటికే రెండు మండలాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెప్పారన్నారు. ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భయంతోనే బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్. చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, జక్క అశోక్ మండల పార్టీ అధ్యక్షులు, బాల్నే వెంకన్న, నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు, నాగెల్లి వెంకట నారాయణ గౌడ్. కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఐక్యంగా పని చేయాలి

**ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలి**

**క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు**

భూపాలపల్లి, డిసెంబర్16, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి, ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశలో విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు మంగళవారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ప్రజల సమస్యలు సర్పంచ్ లు వేగంగా పరిష్కరించాల్సి న అవసరం ఉందన్నారు. సీఎం



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ విజయవంతంగా పూర్తి అయిందని, రెండో దశ త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా జరుగుతుందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహ పడకుండా, రేపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. అంతకు ముందు గ్రామాల వారీగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల బొకే లు ఇస్తూ, స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే కూడా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.




## మున్సిపల్ కమిషనర్ ని కలిసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కొయ్యడ ఉదయ్ కుమార్ ను మాజీ వైస్ ఛైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ సమస్యల గురించి కమిషనర్ తో చర్చించడం జరిగింది. పట్టణంలో నెలకొన్న సానిటేషన్, కుక్కల బెడద, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని అడగడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సత్వరమే చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముంజంపల్లి మురళీధర్, ఎడ్ల మోనిక శ్రీనివాస్, టౌన్ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు సాధించిన వారిని అభినందించిన సింగరేణి జియం

భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఆల్ ఇండియా 54వ మైన్స్ రెస్క్యూ కాంపిటిషన్ నాగ్‌పూర్‌లో జరిగిన పోటీల్లో సింగరేణి ఉద్యోగులు పథకాలు సాధించిన సందర్భంగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాజియం హృదయ పూర్వక అభినదనలు తెలిజేశారు. అనంతరం జియం మాట్లాడుతూ . ప్రమాద సమయాల్లో ప్రాణాలను కాపాడే మైన్స్ రెస్క్యూ బృందాల సేవలు అత్యంత కీలకమని ఆయన అన్నారు. ఈ విజయానికి ఉద్యోగుల క్రమశిక్షణ, కఠిన శిక్షణ, అంకితభావమే ప్రధాన కారణాలని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించడం ద్వారా సింగరేణి సంస్థ ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింత పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీల్లో సింగరేణి ఉద్యోగులు మరిన్ని విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మైన్స్‌లో భద్రతకు



ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశాన్ని ఈ విజయం ఇస్తుందని, యువ ఉద్యోగులు ఈ రెస్క్యూ బృందాల విజయాల నుంచి ప్రేరణ పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విజయాలు సాధించేందుకు మేనేజ్‌మెంట్ పూర్తి సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా మహిళా రెస్క్యూ టీమ్ సభ్యులు చూపిన సాహసం, నైపుణ్యం, ఆత్మవిశ్వాసం దేశవ్యాప్తంగా మహిళలకు, మరియు సింగరేణి మహిళ ఉద్యోగులకు ప్రేరణగా నిలిచిందన్నారు . పురుషులతో సమానంగా క్లిష్టమైన బాధ్యతలు నిర్వర్తిస్తూ, మైన్స్ రెస్క్యూ రంగంలో మహిళల సామర్థ్యాన్ని చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, పర్సనల్ ఆఫీసర్ శ్రావన్ కుమార్, రెస్క్యూ ఇంచార్జ్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన సర్పంచ్‌లు

భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా గెలుపొందిన ప్రజాప్రతినిధులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. భూపాలపల్లి మండలం కొత్తపల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి, వార్డు మెంబర్లు, అదే విధంగా గణపురం మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ తోట రాకేష్, వార్డు మెంబర్స్ గుండు సుభాష్, జంజర్ల సుభద్ర శ్రీను, ఎంకటి దేవేందర్ తదితరులు కలవడం జరిగింది.సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అదే విధంగా వారి గెలుపు కొరకు కృషి చేసిన వారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి, మారేపల్లి సూర్యప్రకాష్,ఎల్లగొండ సతీష్,దండ్రే రణపతి, మ్రి అశోక్ మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి వెంట మండల మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదానీ, అంబానీలకు లాభం చేయడం కోసమే బొగ్గు బ్లాకుల వేలం

భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కోల్ ఇండియా వ్యాప్తంగా 41బొగ్గు బ్లాకులను కేంద్రం ప్రభుత్వం వేలం వేయడాన్ని ఒప్పుకునేదే లేదని, మణుగూరు పికె ఓసి2 డీప్ సైట్ ని వేలం వేస్తే కార్మిక సంఘాల ఆధ్వర్యంలోమరో పోరాటం తప్పదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. లాభాల్లో ఉన్న మణుగూరు పికె ఓసి2 ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలైన ఆదాని, ఏఎంఆర్ జెన్కో, మేఘ కృష్ణారెడ్డి, ప్రభుత్వ రంగ సంస్థలైన జెన్కో కంపెనీలకు వేలం వేయడానికి ఏడు కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. పీకే ఓ సీ 2ను సింగరేణి దక్కించుకోకుంటే మణుగూరులో సింగరేణి మనుగడకే ప్రమాదం పొంచి ఉందన్నారు. అందులో ప్రభుత్వ రంగ సంస్థ అయిన జెన్కో వేలంలో పాల్గొనడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే జెన్కో సంస్థ వేలం నుండి విరమించుకోవాలని




డిమాండ్ చేశారు. ఈ మణుగూరు పీకే ఓసి 2 ఓసి బ్లాక్ లలో సుమారు 60 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, 167 హెక్టార్లలో బొగ్గు ఉందని, కంపెనీకి ఆదాయాన్ని తెచ్చి దాన్ని ప్రైవేట్ కంపెనీలకు వేలం వేయడం దుర్మార్గమని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీలకు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని, వారికి లాభం చేకూర్చడం కోసమే ఈ బొగ్గు బ్లాగులను వేలం వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మణుగూరు పీకే ఓసి2 ని వేలం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ కమిటీగా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోలేని సింగరేణి రక్షణ కోసం విశాఖ స్టీల్ ఉద్యమంలాగా రాబోయే రోజుల్లో కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, స్థానిక నాయకులు నల్ల సత్తి కుమారస్వామి, బాబురావు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీ అండ్ ఎండిగా కృష్ణ భాస్కర్

భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నూతన ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం టీఎస్ జెన్కో సి అండ్ ఎండిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న కృష్ణ భాస్కర్ కు సింగరేణి సంస్థ సి అండ్ ఎండిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. త్వరలో ఆయన సింగరేణి సి అండ్ ఎండిగా అదనే బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

# మానుకోట అభివృద్ధికి రైల్వే మెయింటనెన్స్ డిపో అవసరం

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్16,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో ఎంతో అవసరమని విద్యార్థి, డిపో సాధన కమిటీ బాధ్యులు కోరుతున్నారు. మంగళవారం విద్యార్థి, పార్టీ, కుల సంఘాలు, సాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొమురంభీం విగ్రహం నుండి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, డిపో సాధన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ దక్షిణమధ్య రైల్వే జోన్ పరిధిలో మహబూబాబాద్‌లో 908.15కోట్లతో మెగా మెయింటనెన్స్ డిపో ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని దీంతో ఈ ప్రాంతం వాసులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా



ఉపాధి లభిస్తుందన్నారు. డిపో తరలిపోతుందని ప్రచారం జరుగుతుందని ఈ డిపోను వదులుకోవడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా లేరని రైల్వే అధికారులు తమ నివేదికలో మానుకోట డిపో ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలన్నారు. రాజకీయంగా ఇక్కడి నుండి తరలించే ప్రయత్నాన్ని ఉద్యమ స్ఫూర్తితో అన్ని రాజకీయ, కుల, ప్రజా, విద్యార్థి, ఇతర సంఘాలు అడ్డుకునే విధంగా ఒకే గొంతుకతో పోరాడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాలు,పార్టీల, సాధన కమిటీ బాధ్యులు పట్ల మధు, బోనగిరి మధు, నాగరాజు, మనోజ్, సాయి, సూర్యప్రకాష్, దోలి సత్యనారాయణ, మైస శ్రీనివాసులు, ఖలీల్, ఫరీద్, ఐలయ్య, వెంకన్న, ప్రేమ్‌చంద్ వ్యాస్, భీమానాయక్, శ్రీను, రమేష్, కృష్ణప్రసాద్, నాగన్న, రామచంద్రు, జానీ, విష్ణువర్ధన్, గోపాల్, మల్లిఖార్జున్, లింగమూర్తి, మహేష్, ఖాజా పాషా, ప్రసాద్, రమేష్, సత్యనారాయణ, హలావత్ లింగ్య, పాపయ్యలతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రపంచ తెలుగు మహాసభల్లో పంజాల ఐలయ్యకు ఆహ్వానం

**గార్ల,డిసెంబర్16,ప్రభాతవార్త:**



ప్రపంచ తెలుగు మహాసభల్లో గార్లక చెందిన కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు ఆహ్వానం అందింది. మాతృభాష ప్రయోజనాలను, ప్రాముఖ్యతను వివరిస్తూ తెలుగు సాహిత్య సాంస్కృతిక కళాభివృద్ధిని కాంకిస్తూ ఈ నెల 27,28తేదీల్లో విజయవాడలో జరిగే మహాసభల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రపంచ తెలుగు కవుల సంఘం అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ లేఖను పంపారు. ఈ మహాసభల్లో ఆయన తెలుగు భాషపై కవితగానం చేయనున్నారు.

## పొన్నం యాకన్నను పరామర్శించిన సర్పంచ్ కమలాకర్

**చిన్నగూడూరు,డిసెంబర్16,ప్రభాతవార్త:**



మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన పొన్నం యాకన్నకు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరుగగా విషయం తెలుసుకున్న గుండంరాజుపల్లి సర్పంచ్ గునిగంటి కమలాకర్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాల సహకారాన్ని అందిస్తామని భరోసా కల్పించారు. గ్రామస్థుల కష్టసుఖాలను పంచుకోవడంలో తమ నాయకత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఆయన వెంట వార్డు మెంబర్ సూరబోయిన ఎల్లమ్మ, కాంగ్రెస్ నాయకులు యాకన్న, సుధాకర్, సోమనర్సయ్య, సత్యనారాయణ, పుల్లయ్య, రామ్మూర్తి, శ్రీనివాస్, ఉపేందర్, వరుణ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రభాగాన నిలుపాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్16,ప్రభాతవార్త:**

జాతీయ కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రభాగాన నిలుపాలి జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు మొదటి త్రైమాసికంలోనే చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స తీసుకునేలా ప్రొత్సహించాలని, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ఐరన్ మాత్రలు అందజేయాలన్నారు. జిల్లాలో సిజెరియన్ కాన్పులశాతం అధికంగా ఉందని సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలన్నారు. అసంక్రమిత వ్యాదుల నివారణలో భాగంగా 30సంవత్సరాలు పై బడిన వారందరికి రక్తపోటు, డయాబెటిస్ వ్యాదులపై స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలన్నారు. సార్వత్రిక వ్యాది నిరోదక టీకాలు కార్యక్రమంలో శిశువులందరికి సంపూర్ణ టీకాలు అందించాలని, కీటకజనిత వ్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. క్షయనివారణలో భాగంగా అనుమానితులకు తెమడ పరీక్షలు నిర్వహించి పాజిటివ్ వస్తే పూర్తి చికిత్స అందించాలన్నారు. డిప్యూటి డియంహెచ్‌వో సుధీర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారులు సారంగం, లక్ష్మినారాయణ, డాక్టర్ నాగేశ్వర్‌రావు, సుమన్ కళ్యాణ్, విజయ్ కుమార్, శ్రావణ్, ప్రత్యూష, ప్రసాద్, వాల్య, సక్కుబాయ్, రాజు, పురుషోత్తం, శారథ, స్వామి, నిలోహన, సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.



## డబ్బులు తీసుకుంటే ఓట్లేస్తారా..?

### -రెంటికి చెడిన రేవడిలా ఓడిన సర్పంచ్ అభ్యర్థుల వ్యధ..!

**బయ్యారం,డిసెంబర్16,ప్రభాతవార్త:**

మూడు విడతల పంచాయతీ ఎన్నికల సమరంలో రెండో విడుత పూర్తి అయింది. అయితే గెలిచిన అభ్యర్థులు డబ్బులు ఖర్చు అయ్యాయని ఇంటికి వెళ్లి ఏడుస్తున్నారో లేదో గాని ఎన్నికను సీరియస్‌గా తీసుకొని డబ్బులు పంచి ఓటమిపాలైన వారి పరిస్థితి దయనీయంగా మారింది. తమ గ్రామంలోని వారు డబ్బులు తీసుకొని కూడా తమకు ఓటు వేయలేదని తెలసి మధనపడిపోతూ బహిరంగంగానే ఏడుస్తున్నారు. కొంతమంది అయితే నేరుగా ఓటర్ల వద్దకు వెళ్లి తాము పంచిన డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**-డబ్బులు పంచినా గెలువని సర్పంచ్ అభ్యర్థులు:** పలు చోట్ల పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచి పోటీ చేసిన తర్వాత ఓటమి పాలైన అభ్యర్థులు తిరిగి డబ్బులు వసూలు చేసుకుంటున్న ఘటనలు జరుగుతున్నాయి. ఇటీవల ఒ గ్రామంలో ఒ పార్టీ మద్ధతుదారు పోటీ చేసి ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచగా ఫలితాల్లో ప్రత్యర్థి ఏకంగా 450ఓట్ల మెజార్టీతో విజయం సాదించాడు. అంతమందికి డబ్బులు పంచినా ఓటర్లు ప్రత్యర్ధికి ఓట్లు వేశారు. దీంతో ఓటమి చెందిన అభ్యర్థి దేవుని ఫొటోతో గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ నాకు ఓటు వేశారో లేదో ప్రమాణం చేయాలని లేనియెడల డబ్బులు తిరిగి ఇవ్వాలని వేడుకొగా అతని ఏడుపును చూసిన పలువురు డబ్బులను తిరిగి ఇచ్చేశారు.

**-అన్ని పార్టీల అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకున్న ఓటర్లు:** 50, 60ఓట్ల తేడాతో ఓడిపోతే డబ్బులు తిరిగి అడుగక పోయేవారమని 450ఓట్ల తేడాతో ఓటమిపాలైనందున తిరిగి అడుగుతున్నామని అభ్యర్థులు చెబుతూ ఓటర్లు మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డబ్బులు తీసుకుంటే ఓట్లేస్తారని కాదు. అన్ని పార్టీల వారు ఇచ్చే డబ్బులను తీసుకొని ఓటర్లు తమకు ఇష్టమైన వారికి ఓటు వేస్తున్నారు. ఆ చిన్న సూక్ష్మాన్ని రాజకీయ నేతలు అర్ధంచేసుకోలేకపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లో మద్యం, డబ్బు యదేచ్ఛగా పంపిణీ జరుగుతున్నాయని ఎన్నికల సంఘానికి పిర్యాదులు వస్తున్నాయి.

**-రాజకీయ నేతలే ఆలోచించుకోవాలి:** డబ్బులు పంచి గెలువాలనుకున్న రాజకీయ నేతలు డబ్బులు పంచుతూనె ఉన్నారు. కానీ ఇప్పుడు అన్ని పార్టీల అభ్యర్థులు అదే పనిచేస్తున్నారు. ప్రతి పార్టీ నుండి ఓటరుకు డబ్బులు చేరుతున్నాయి. కాని ఓటరుకు ఉండే ఒక్క ఓటు తాను ఎవరికి వేయాలనుకుంటున్నాడో అతనికి వేస్తాడు. అప్పుడు డబ్బులు పంచి ఎలాంటి ప్రయోజనం ఉండడం లేదు. అందుకే రాజకీయ నేతలు డబ్బులు మిగుల్చుకోవడానికైనా క్లీన్ పాలిటిక్స్ చేయాల్సిన అవసరం కనిపిస్తుంది.

## ఎన్నికల సామాగ్రి పంపిణీని పరిశీలించిన అధనపు కలెక్టర్

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్16,ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ విడుత ఎన్నికలు జరిగే ఆరు మండలాలు డోర్నకల్, గంగారం, కొత్తగూడ, కురవి, మరిపెడ, సీరోలు మండలాల్లోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని మండలాల అధికారులు సబిత, నర్సింహామూర్తి, సీరోలు, విజయనిర్మల, కిరణ్‌కుమార్, గంగారం, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా

**గార్ల,డిసెంబర్16,ప్రభాతవార్త:**



గార్ల శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మొదటి రోజు హనుమాన్ చాలీసా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ హత్తిరాంనాయక్-పార్వతి దంపతులు 41పర్యాయాలు హనుమాన్ చాలీసా చేసి స్వామివారి ప్రసాదం పంచిపెట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

## సర్పంచ్ కమలాకర్‌కు ఎమ్మెల్యే అభినందనలు

**చిన్నగూడూరు,డిసెంబర్16,ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన చిన్నగూడూరు మండలంలోని నూతన సర్పంచ్‌లు మంగళవారం మరిపెడలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గుండంరాజుపల్లి సర్పంచ్‌గా విజయం సాదించిన కమలాకర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామ ప్రజల నమ్మకంతో సాదించిన విజయాన్ని అభివృద్ధి మార్గంలో మలచాలని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను కాపాడుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యేకు హామి ఇచ్చారు. ఈ బేటిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపు యూత్ ఆధ్వర్యంలో వార్డు సభ్యురాలికి సన్మానం

**చిన్నగూడూరు,డిసెంబర్16,ప్రభాతవార్త:**



చిన్నగూడూరు మండలంలోని పగిడిపల్లిలో గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన 6వ వార్డు సభ్యురాలు గంధసిరి భవానిఉపేందర్‌ను మంగళవారం బాపు యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపుయూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తాగునీటి సౌకర్యాన్ని పరిశీలన

### ఎస్.హెచ్.వి.ఆర్ పై రాష్ట్ర బృందం క్షేత్ర పరిశీలన

*నెల్లికుదురు, డిసెంబర్ 16,ప్రభాత వా*

పరిశుభ్రమైన పచ్చని పాఠశాలయే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ హరిత విద్యాలయ్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎచ్వీఆర్ రాష్ట్ర బృందం మంగళవారం జిల్లాలోలని పలు పాఠశాలల్లో క్షేత్ర పరిశీలిన నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఎచ్వీఆరఖ రాష్ట్ర పరిశీలకులు నాగరాజు మహబూబాబాద్ మండలంలోని జడ్పీహెచ్ఎస్



తాళ్లపూసపల్లి, నెల్లికుదురు మండలంలోని జడ్పీహెచ్ఎస్ నెల్లికుదురు, కాచికల్ ప్రాథమికోన్నత పాఠశాల, తొర్రూరు మండలంలోని పీఎస్ఆర్ పాఠశాలలో సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ పరిమల పూర్ణచందర్ తో కలిసి క్షత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో శానిటేషన్, టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం, డస్టుబిన్స్ తదితర వాటిని పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో మొత్తం 8 పాఠశాలల్లో పరిశించాల్సి ఉన్నాయని తెలిపారు. 4 పాఠశాలలోల పరిశీలిన పూర్తైనట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్హెచ్ఎవ్వార్ పోర్టల్లో ఆన్లైన్ చేసిన సమాచారంను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. సంబంధిత నివేదికను నిర్దేశిత పార్మెట్లో ఉన్నత అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏ.రాందాస్, సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ పరిమల పూర్ణచందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.రవి, కనుకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌నగర్ గ్రామస్తులకు కృతజ్ఞతలు

*బచ్చన్నపేట, డిసెంబరు 16 ప్రభాతవార్త :*

గోపాల్‌నగర్ గ్రామస్తులకు కృతజ్ఞతలు అని టిఆర్ఎస్ నాయకుడు బొమ్మ



నరసింహులు అన్నారు. గోపాల్‌నగర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పేరబోయిన కళ్యాణి పరుశరాములను గెలిపించినందుకు గోపాలనగర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలతో పాటు కృతజ్ఞతలు అని, గోపాల్‌నగర్ ప్రజలకు రుణపడి ఉన్నామని తెలిపారు. గోపాల్‌నగర్ అభివృద్ధికోసం నూతన సర్పంచ్ అయిన పెరబోయిన కళ్యాణి పరుశరాములు కృషి చేస్తారని కోరారు.

## గ్రామాల్లో నిస్వార్థత పాలనను అందించాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*సంగెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

గ్రామాల్లో నిస్వార్థత పాలనను అందించాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గ్రామ స్థానిక ఎన్నికల సమరంలో భాగంగా రెండో విడతలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డ్ నెంబర్ల అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా సంగెం, గీసుకొండ మండలాల సర్పంచులు, వార్డు మెంబర్లు మంగళవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రకాష్ రెడ్డిని ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించి తమ ఆనందోత్సవాన్ని ఎమ్మెల్యేతో పంచుకున్నారు. అదే ఆనందంతో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సం గెం, గీసుకొండ మండలాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచ్ స్థానాలను అత్యధికంగా గెలుచుకోవడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తుందని, సంగెం మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, మూడో విడతలో జరిగే ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని ఆయన తెలిపారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచులు స్థానికంగా గ్రామాల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులను



గెలిపించాయని ప్రజలు మీకు ఇచ్చిన విజయ తీర్పును శిరసా వహిస్తూ సర్పంచ్ అనే బింకముతో ఎలాంటి అహంభావము, హావాభావాలు, అహంకారము లేకుండా గ్రామ ప్రథమ పౌరుడిగా సాదాసీదాగా ప్రజల తో మమేకమై తమ పదవికి న్యాయం చేస్తూ నిస్వార్థతతో మంచి పాలన అందిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము పట్టుదలతో ఉందని సర్పంచులు వార్డు మెంబర్లు ఐక్యతతో ప్రజలతో మమేకమై గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన వాక్యానించారు. అనంతరం ఆయా గ్రామాల్లో గెలిచిన సర్పంచులు సాధించిన ఓట్ల ఆధిక్యతను తెలుసుకుంటూ వారిపై ప్రశంసల జల్లు కురిపించారు. సంగెం మండలం తీగరాజుపల్లెలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం లో రెబల్గా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్గా గెలుపొందిన కరుజుగుత్త రమ భర్త కర్జుగుత్త గోపాల్ నేటి స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పై 241 ఓట్ల మెజార్టీ సాధించడంతో ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ సర్పంచ్ గోపాలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గొల్లపల్లి సర్పంచ్ కన్నబోయిన సంధ్య, కృష్ణా నగర్ సర్పంచ్ గోపతి రవళి, మొండ్రాయి సర్పంచ్ గూడ స్వరూప, ముమ్మిడివరం గ్రామ సర్పంచ్ నల్లం వీరస్వామి, వంజరపల్లి గ్రామ ఉపసర్పంచ్ మోర్తాల చందర్రావు, వెంకటాపూర్ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆశాలపల్లి గ్రామ సర్పంచ్ కొంగర మల్లమ్మ, వి ఆర్ ఎం తండా గ్రామ సర్పంచ్ బానోతు వెన్నెల, అనంతారం గ్రామ సర్పంచ్ తాటికాయల సతీష్, వజ్ర రాజు, శాయంపేట హవేలీ గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, కామారెడ్డిపల్లి సర్పంచ్ చిర్ర అనిత, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎమ్మెల్యే సహకారం నూతన పాలకవర్గం సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్

*నరసింహుల పేట డిసెంబర్ 16 ప్రభాతవార్త*

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారం నూతనంగా గెలిచిన సర్పంచులు వార్డు సభ్యుల సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో నూతనంగా గెలిచిన సర్పంచులకు సన్మానించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చేసిన అభివృద్ధి చూసి మండలంలోని 17 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం పట్ల కాంగ్రెస్ మండల పార్టీ పక్షాన మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు దసురు చిర్ర సతీష్ యాకయ్య రవి యాదగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం సర్పంచులతో సాధ్యం

*నెల్లికుదురు,డిసెంబర్ 16,ప్రభాత వార్త*

గ్రామ స్వరాజ్యం సర్పంచులతోనే సాధ్యమని మానుకోట టైమ్స్ న్యూస్ చానల్ అధినేత బొడ్డు అశోక్ అన్నారు.మంగళవారం స్థానిక మండల కేంద్రంలో మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు ఘన సత్కారం చేసి జ్ఞాపకలను అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు చంద




శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ... గ్రామ స్వరాజ్యం సర్పంచ్లతోనే సాధ్యమని నూతనంగా ఎన్నికైన సర్పంచులు నమ్ముకున్న ప్రజల కోసం అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఛానల్ కెమెరామెన్ చదల యాకాంతం,ఆయా గ్రామాల సర్పంచ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*చిట్యాల డిసెంబర్ 16 ప్రభాతవార్త :*

మండలంలో ఇటీవల జరిగి న పంచాయతీ ఎన్నికల్లో గెలు పొందిన సర్పంచ్ ,ఉప సర్పం చ్ ,వార్డు సభ్యులు మంగళవారం జిల్లా కేం ద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించా రు. మండ లంలో 26 గ్రామపం చాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 16 గ్రామ పంచాయతీ సర్పంచులు గెలుపొందారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఐదు గ్రామపంచా యతీలు మినహా ఎన్నికల్లో గెలుపొందిన 11 మంది స ర్పంచ్ లను ఉపసర్పంచ్ లను వార్డు సభ్యులను మంగళ వారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే సన్మానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లా డుతూ. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తన వంతు సహక రిస్తానని హామీ ఇచ్చారు . గ్రామాల అభివృద్ధి కోసం నూతన పాలకవర్గం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ సర్పంచులు సిరి పెల్లి జంపయ్య బండి భగవాన్ , కర్రు లక్ష్మి, పర్ల పెల్లి రవి, మటికే సుజాత రవీందర్, పులి అంజిరెడ్డి నక్క భాస్కర్, తరాల ప్రమీల, బుర్ర చంద్రకళ రవీం దర్, కాసం మాధవి, గుంటిపల్లి నాగమల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ గుండెపు రెడ్డి స్వప్న శ్రీనివాసరావు, కాంపె పెల్లి శ్రీకాంత్, నాయకులు చిలుకల రాయకోమురు, గడ్డం కొ మురయ్య కొక్కుల సదానందం బుర్ర శ్రీనివాస్, గంగాధరి రవీం దర్, వార్డు సభ్యులు అల్లంరాజు, శనిగరం మొగిలి , నాయకులు ఆకుల రవీందర్ ,ఆదిరెడ్డి, అల్లకొండ కుమార్, రంపిస రవీందర్, బుర్ర రాములు, నల్ల రాజిరెడ్డి, బండి రాజు, తడక కుమార్, మేదరి రామచంద ర్ ,నూతన వార్డు మెంబ ర్లు, తదితరులు , పాల్గొన్నారు.



# పంచాయతీలకు నిధుల కేటాయింపు, మహిళా సాధికారత పై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నించారు

**గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలి: ఎంపీ డా.కడియం కావ్య**

*ప్రభాతవార్త సుబేదారి:*

వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు, మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ, డిజిటల్ పాలన, గ్రామీణ మౌలిక సదుపాయాల పురోగతిపై లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, 15వ ఆర్థిక సంఘం కింద వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు ఎంత మేరకు నిధులు కేటాయించారో, వాటి వినియోగ ధృవీకరణ పత్రాలు సమర్పణ స్థితిగతులపై వివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) పథకం కింద మహిళా సర్పంచులు, మహిళా ప్రజాప్రతినిధులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల వివరాలు, శిక్షణ పొందిన మహిళల సంఖ్యను వెల్లడించాలని అడిగారు. అలాగే గ్రామ పంచాయతీల్లో పారదర్శక పాలన కోసం ఇ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ వంటి డిజిటల్ పాలనా సాధనాల అమలు స్థితి ఏమిటి, వరంగల్ జిల్లాలో ఎన్ని పంచాయతీలు ఈ పోర్టల్‌ను వినియోగిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి వరంగల్ జిల్లాలో పూర్తయిన ప్రాజెక్టులు, ప్రగతిలో ఉన్న పనుల వివరాలు తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డా. కడియం కావ్య డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు, అధికారాలు అందితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, నిధుల వినియోగంలో పారదర్శకత, మహిళా నాయకత్వానికి బలమిచ్చే శిక్షణ అత్యంత కీలకమని ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలని ఎంపీ స్పష్టం చేశారు. దీనికి స్పందించిన కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), 2020 21 నుంచి 202324 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ. 6,021.18 కోట్లు అన్‌టైడ్, టైడ్ నిధులుగా విడుదల చేసినట్లు తెలిపారు. 202021లో రూ. 1,847 కోట్లు, 202122లో రూ. 1,365 కోట్లు, 202223లో రూ. 1,415 కోట్లు, 202324లో రూ. 1,424.18 కోట్లు విడుదలైనట్లు మంత్రి వివరించారు. అయితే 202425కు సంబంధించి రూ. 1,514 కోట్లు, 2025 26కు రూ. 1,477 కోట్లు నిధులు ఇంకా విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికైన గ్రామీణ స్థానిక సంస్థలు లేకపోవడం, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల అమలులో లోపాలు ఉండటమే ఇందుకు కారణమని చెప్పారు. పంచాయతీల స్థాయిల వారీగా నిధుల పంపిణీ రాష్ట్రాల బాధ్యతేనని, కేంద్ర ప్రభుత్వం వద్ద అలాంటి డేటా లేదని మంత్రి స్పష్టం చేశారు. మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ అంశంపై స్పందిస్తూ, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) పునరుద్ధరణ తర్వాత 202223 నుంచి దేశవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళలకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఇందులో 27.3 లక్షల మంది ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారని చెప్పారు. అలాగే పంచాయత్ నేత్రి అభియాన్ కింద 2025 నవంబర్ 25 నాటికి 44,143 మంది మహిళా నాయకులను నాయకత్వం, పాలన, కమ్యూనికేషన్, నిర్ణయాత్మక నైపుణ్యాల్లో శక్తివంతం చేసినట్లు వివరించారు. డిజిటల్ పాలనపై సమాధానంగా, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ ద్వారా 202425లో 2.55 లక్షల గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలు అప్లోడ్ చేశాయని, పీఎఫ్ఎంఎస్ అనుసంధానంతో రూ. 61 వేల కోట్లకు పైగా నిధులు నేరుగా బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకత కోసం మేరి పంచాయత్, గ్రామసభల నిర్వహణకు పంచాయత్ నిర్ణయ్, ఆడిట్లకు ఆడిట్ ఆన్‌లైన్ వంటి యాప్‌లు ఉపయోగంలో ఉన్నాయని చెప్పారు. గ్రామీణ రహదారులు, తాగునీటి పనులపై అడిగిన ప్రశ్నకు పంచాయతీలు రాష్ట్ర పరిధిలోకి వస్తాయని, పూర్తి వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద లేవని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే నిధుల సకాలంలో విడుదల, సమర్థ వినియోగం, మహిళల నాయకత్వానికి మద్దతు, డిజిటల్ పాలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వరంగల్ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని కోరారు.



# పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు

*డిసెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం:

*ప్రభాతవార్త: భీమదేవరపల్లి (డిసెంబర్ 16)*

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మిత్రుడికి పూర్వ విద్యార్థుల చేయూముల్కనూరు హైస్కూల్ 8687 బ్యాచ్ విద్యార్థుల దాతృత్వం చేస్తూ, ముల్కనూరుకు చెందిన పూర్వ విద్యార్థుల బృందం తమ సహవిద్యార్థి పట్ల గొప్ప మానవత్వాన్ని ప్రదర్శించింది. సుమారు మూడు దశాబ్దాల క్రితం ముల్కనూరు హైస్కూల్‌లో కలిసి చదువుకున్న పాత జ్ఞాపకాలను మనసులో ఉంచుకుని, ఆపదలో ఉన్న మిత్రుడికి వారు అండగా నిలిచారు. ముల్కనూరు గ్రామానికి చెందిన మాదుగుల బిక్షపతి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముఖ్యంగా, ఆయన కిడ్నీలు చెడిపోవడంతో వైద్య ఖర్చులు మోయలేని భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న, 198687 విద్యా సంవత్సరంలో ఆయనతోపాటు చదువుకున్న స్నేహితులు తక్షణమే స్పందించారు. కేవలం పలకరించి వదిలేయకుండా, తమ మిత్రుడి కష్టంలో పాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. స్నేహితులందరూ కలిసి ఉదారంగా విరాళాలు పోగుచేసి, మొత్తం ..25,000/ (ఇరవై ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని బిక్షపతికి అందజేసి, ఆయన ధైర్యాన్ని పెంచే ప్రయత్నం చేశారు. తమ ప్రియ మిత్రుడు మాదుగుల బిక్షపతి త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ మామూలు జీవితం గడపాలని ఈ సందర్భంగా వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ స్నేహానికి, సంఘీభావానికి ప్రతీకగా నిలిచిన కార్యక్రమంలో గిరబోయిన కొమురయ్య, మాదుగుల శ్రీనివాస్, చిదురాల శ్రీనివాస్, గంజి రాజమౌళి, సంపత్, ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు తమ సహచరుడికి అందించిన ఈ సహాయం, ప్రస్తుత సమాజంలో స్నేహబంధం యొక్క గొప్పతనాన్ని, ఒకరికొకరు తోడుగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది.



గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# గంగారాం లో పోలింగ్ కు సర్వం సిద్ధం

**నేడే మూడో విడుత పంచాయతీ పోలింగ్ 12 పంచాయతీల్లో 9174 మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది**

*గంగారాం డిసెంబర్ 16,ప్రభాతవార్త*

మూడో విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న గంగారం మండలంలో ఈనెల 17న నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది మండలంలో 12 గ్రామపంచాయతీలు ఉండగా మూడు సర్పంచ్లు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే ఈ క్రమంలో మిగిలిన 9 సర్పంచ్ స్థానాలకు 75 వార్డు స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది



ఇందు కొరకు ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల కొరకు ఆయా గ్రామాలలోని పాఠశాల భవన సముదాయాలను ఉపయోగించుకుంటున్నారు పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగనుంది మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 7వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు పోలింగ్ ప్రక్రియ ఉపయోగించే పోలింగ్ సామాగ్రి మొత్తాన్ని మండల పరిషత్ కార్యాలయం నుండి మంగళవారం పోలింగ్ సిబ్బందికి అందజేశారు బ్యాలెట్ బాక్సులు బూత్ వారి ఓటర్ల జాబితాతో బ్యాలెట్ పేపర్లతో పాటు ఇతర ఎన్నికల సమగ్రిని మొత్తం పోలింగ్ సిబ్బందికి అందజేయగా వాటిని స్వీకరించిన సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో తరలి వెళ్లారు మండలంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడానికి సుమారు 100 మంది సిబ్బందిని నియమించగా మంగళవారం ఉదయమే వివిధ మండలాల నుండి ఎన్నికల సిబ్బంది గంగారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు పోలింగ్ సామాగ్రి పంపిణీ కొరకు అధికారులు కౌంటర్లు ఏర్పాటు చేశారు ఇదిలా ఉండగా మండలంలో ఎలాంటి అవచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగే దిశగా ఒక డిఎస్పీ పర్యవేక్షణలో 3గురు సీఐ లు,5గురు ఎస్ ఐ, లను ఇతర సిబ్బంది మొత్తం వందమంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నారు దీంతోపాటు సీసీ కెమెరాల నిఘాల మధ్యలో పోలింగ్ జరగనుంది పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే బ్యాలెట్ బాక్స్ లను ఆ ప్రాంతాల్లోనే ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలకు తరలించి మధ్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నారు ఆ తర్వాత కొన్ని గంటల్లోనే ఫలితాలు వెల్లడి కానున్నాయి

# ఫిట్ గా ఉండండి ఆరోగ్యంగా ఉండండి

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్,ఇండియా

*కాజీపేట్ డిసెంబర్16(ప్రభాతవార్త)*

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్,ఇండియా115వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వరంగల్ ప్రాంతీయ కార్యాలయం వారు ఫాతిమా నగర్ లోని మొక్కలు నాటాలి, వాకింగ్ చేయాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అధికారి, వి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ప్రతి ఒక్కరు మనం నడక తప్పనిసరి చేసుకోవాలని వారు అన్నారు. ప్రాంతీయ అధికారి, టి.సాయికుమార్ అబ్దుల్ ఖాదర్ షేక్, ప్రాంతీయ కార్యాలయ ఉద్యోగులు బ్రాంచ్ మేనేజర్లు, రమేష్, ఇమ్రాన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటేద్దాం రారండి..!

-నేడు మూడవ విడత...

-కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ..

-సర్పంచ్‌లను గెలిపించుకునేందుకు నేతల సర్వశక్తులు

-కాటారం డివిజన్‌లో 81 పంచాయతీలు..

-మూడు పంచాయతీలు, 126 వార్డు స్థానాలు ఏకగ్రీవం..

-78 పంచాయతీలు, 570 వార్డు స్థానాలకు పోలింగ్

-ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్

-మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు నిర్వహణ

-పోలీంగ్‌కు సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం..

-భద్రతా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం..

-పోలీంగ్ సామాగ్రితో తరలిన ఎన్నికల సిబ్బంది..

-మంగళవారం జోరుగా సాగిన మద్యం, డబ్బు పంపిణీ..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పంచాయతీ ఎన్నికల్లో చివరి దశ మూడో విడత కీలక సమరం నేడు బుధవారం జరుగనుంది. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పోలింగ్, కౌంటింగ్ జరుగనుంది. ఇక గ్రామాల్లో నేటితో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఎన్నికల సందడికి తెరపడనుంది. మొదటి, రెండవ విడతలలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పంచాయతీ పోరు రసవత్తరంగా మారింది. మూడవ విడతలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మంథని నియోజకవర్గం కాటారం సబ్ సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్‌రావు మండలాల్లోని 81 గ్రామ పంచాయతీలకు పోలింగ్, కౌటింగ్ జరుగనుంది.



కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు, మహాముత్తారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు, మహదేవపూర్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు, మల్హర్‌రావు మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరుగనుంది. కాగా కాటారం మండలంలకు 210 పోలింగ్ స్టేషన్లు, మహదేవపూర్‌కు 162, మహాముత్తారంకు 196, మల్హర్‌రావు మండలానికి 128 పోలింగ్ స్టేషన్‌లకు అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 4 మండలాల్లో 696 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కాటారం మండలంలో 30,785 ఓటర్లు, మహదేవపూర్ మండలంలో 25,434 మంది ఓటర్లు, మహాముత్తారంలో 20,286 ఓటర్లు, మల్హర్‌రావు మండలంలో 21,547మంది ఓటర్లు ఓటు వేయనున్నట్లు తెలిపారు. కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలుండగా సర్పంచ్‌లు ఏ ఒక్కటి కూడా ఏకగ్రీవం కాలేదు.



మండలం మొత్తం 106మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో తలపడనున్నారు. వార్డు సభ్యులు కాటారం మండలంలో 47మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. అందులో శీరాపూర్, ధర్మసాగర్ పంచాయతీల్లో వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మహాముత్తారం మండలంలో 93మంది సర్పంచ్ బరిలో ఉండగా స్థంభంపల్లి(పీకే) పంచాయతీతో పాటు మొత్తం ఎనిమిది వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో స్థంభంపల్లి(పీకే) సర్పంచ్‌గా చీపురు రాజక్కకు ఏకగ్రీవ అయ్యింది. వార్డు స్థానాల్లో 39 ఏకగ్రీవం అయ్యాయి. మండలంలో 148 వార్డు స్థానాలకు గాను 388మంది బరిలో ఉన్నారు. మహదేవపూర్ మండలంలో 18గ్రామ పంచాయతీలకు 56 మంది సర్పంచ్ అభ్యర్థులు, 157 వార్డు స్థానాల్లో 333మంది బరిలో నిలిచారు. కాగా 14 వార్డు స్థానాలు మాత్రం ఏకగ్రీవం అయ్యాయి. మల్హర్‌రావు మండలంలో సర్పంచ్‌కి 42మంది, 162 వార్డు స్థానాల్లో 237 మంది పోటీలో నిలిచారు. దుబ్బపేట, చిన్నతూండ్ల పంచాయతీలు, 26 వార్డు స్థానాలు మల్హర్‌రావు మండలంలో ఏకగ్రీవంగా నిలిచాయి.

**-ఉదయం 7 గంటల నుంచే పోలింగ్..**

మూడవ విడతలోను పోలింగ్ ఉదయం 7 గంటల నుంచే ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగనుంది. ఒంటి గంట లోపు పోలింగ్ స్టేషన్‌లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. ఒకవేళ 2 గంటల లోపు పోలింగ్ పూర్తి కానీ పక్షంలో పోలింగ్ తరువాత కౌంటింగ్ చేపడతారు. ఇదే రోజు సాయంత్రం ఉప సర్పంచ్ ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకుంటారు. కాటారం డివిజన్ పరిధిలో సుమారు 2వేల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఇందులో పిఓలు 835, ఓపిఓలు 1,052 మంది మొత్తం 1887 మంది అలాగే జోనల్ ఆఫీసర్‌లు 15మంది, రూట్ ఆఫీసర్‌లు 30మంది, మైక్రో అబ్జర్వర్‌లు 32 మంది, వెబ్ క్యాస్టింగ్ 35మంది ఉంటారని తెలిపారు. బ్యాలెట్ బాక్స్‌లు కాటారం మండలానికి 252, మహదేవపూర్ 184, మహాముత్తారం 235, మల్హర్‌రావు 154 మొత్తం నాలుగు మండలాలకు కలిపి 825 బ్యాలెట్ బాక్స్‌లు ఉండనున్నట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోలీంగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేస్తున్న క్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియామవళిని తూచ తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణల నేతృత్వంలో ముందస్తు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**-ఓట్ల కోసం నోట్ల పంపిణీ...**

మూడవ విడతలోను సర్పంచ్ అభ్యర్థులు పెద్ద ఎత్తున ఖర్చు చేశారు. వారం రోజులుగా మద్యం, మాంసం విందులతో హోరెత్తించిన అభ్యర్థులు చివరి రోజు మంగళవారం ఓటర్లకు నోట్లు పంపిణీ చేశారు. కొన్ని గ్రామాల్లో ఓటుకు రూ.500లు, మరికొన్ని గ్రామాల్లో రూ.1000 నుండి రూ.1500లు పంపిణీ చేశారు. కాగా డబ్బుల పంపిణీ మాత్రం గ్రామాలల్లో బహిరంగంగానే జరిగింది.



# నేటి పోలింగ్ - కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. నేడు (బుధవారం) జరిగే గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎలక్షన్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్‌లో సరిచూసుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయితీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతిఒక్క వస్తువును ప్రిసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేశారో పరిశీలించి అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్‌తో పాటు పోలింగ్‌కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్‌తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరించాలన్నారు. పోలింగ్



నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేడు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఎలక్షన్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధికారులను అ భి న ం ద ి ం చా ర ు . ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్రనాయక్, ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.